నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
సోమవారం06
మే 2024
పేజీలు 8
శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు

# ప్రత్యేక హెూదా రావాలంటే...కాంగ్రెస్ అధికారం లోకి రావాలి..

**-కాంగ్రెస్ పార్టీ పి. సి. సి. అధ్యక్షురాలు. వై. ఎస్. షర్మిల**









**కోవూరు (మేజర్ న్యూస్ )** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక హెూదా రావాలంటే కేంద్రం లో కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి రావాలని అప్పుడే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి న్యాయం జరుగుతుందని,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ పి. సి. సి.అధ్యక్షురాలు వై. ఎస్. షర్మిల పేర్కొన్నారు. ఆదివారం నెల్లూరు జిల్లా కోవూరు నియోజకవర్గం లో న్యాయ యాత్ర సభలో ముఖ్య అతిధి గా పాల్గొన్నారు. ఈ సభకు వేలాది మంది ప్రజలు హాజరైనారు. ఈ సందర్బంగా వై. ఎస్. షర్మిల మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం లో లిక్కర్ మాఫీయా, మైనింగ్ మాఫీయా, మట్టి మాఫీయా తో అవినీతి, అక్రమాలు జరిగాయాన్నారు. చంద్రబాబు నాయుడు మోదీ తో బహిరంగంగా పొత్తు పెట్టుకొంటే, జగన్ మోహన్ రెడ్డి అవినీతి, అక్రమాలు కోసం పొత్తు పెట్టుకున్నరన్నారు.ధనవంతుల పార్టీ లకు, పేదల పార్టీ అయినా కాంగ్రెస్ పార్టీ కి మధ్య ఈ ఎన్నికలు జరుగుతున్నాయాన్నారు. ప్రత్యేక హెూదా వస్తే నియోజకవర్గానికి 50 పరిశ్రమలు దాకా వస్తాయని, అప్పుడే నిరుద్యోగ సమస్య తొలిగిపోతుందన్నారు. జగన్ మాటలకు రాష్ట్ర ప్రజలు మోసపోయారన్నారు. వైస్. ఎస్. రాజశేఖర్ రెడ్డి ఆశయాలను తుంగలో తొక్కారన్నారు. రెండు లక్షలా ఇరవై ఐదు వేల ఉద్యాగాలు ఇప్పటికి కూడా భర్తీ చేయలేదన్నారు. ఇరవై ఐదు వేల ఖాళీ గా ఉన్న టీచర్ ల ఉద్యోగాలు భర్తీ చేయలేదన్నారు. పూర్తి మద్యపాన నిషేధం అని చెప్పి, మహిళ ల జీవితాలను నాశనం చేసారని ఆమె ఆగ్రహం వ్యక్తం వేశారు.

**పార్లమెంట్ అభ్యర్థి కె. రాజు మాట్లాడుతూ..............**

తాను నెల్లూరు జిల్లా లో 30సంవత్సరాల క్రితం 4సంవత్సరాలు పాటు జిల్లా కలెక్టర్ గా పని చేశానని, ఆ సమయంలో సారా వ్యతిరేక ఉద్యమం, అక్షరాస్య త ఉద్యమం నిర్మూలన ను కృషి చేశానని గుర్తు చేశారు. జిల్లా పై పూర్తి అవగాహన ఉందని ప్రజలకు సేవ చేయడానికే పోటీ చేస్తున్నా అన్నారు. తనని గెలిపిస్తే జిల్లా సమస్యలు పై పోరాడుతానని హామీ ఇచ్చారు.

**కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ..............**

పేద, బడుగు, బలహీన వర్గాలు, మైనారిటీ ల పార్టీ కాంగ్రెస్ పార్టీ అని తెలిపారు. కోవూరు శాసన సభ్యులు ప్రసన్న కుమార్ రెడ్డి ఆరు సార్లు గెలిచినా కూడా త్రాగు నీరు, రోడ్డు ల సమస్యలు ఇంకా ఉన్నాయన్నారు. వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి తెలుగుదేశం పార్టీ కార్యకర్తనా, లేకపోతే ఏ రోజు అయినా పార్టీ జెండా మోసిందా అని చంద్రబాబు నాయుడు తెలుగుదేశం పార్టీ ఆత్మ గౌరవాన్ని వేమిరెడ్డి కాళ్ల మీద పెట్టారన్నారు. రాష్టానికి ప్రత్యేక హెూదా వస్తేనే నిరుద్యోగ సమస్య తొలిగిపోతుందాన్నారు. తనను కాంగ్రెస్ పార్టీ తరపున కోవూరు నియోజకవర్గం నుంచి శాసన సభ కు పంపిస్తే నియోజకవర్గం లో వంద శాతం అభివృద్ధి జరుగుతుందని హామీ ఇచ్చారు. వై. ఎస్. షర్మిల ఆంధ్రుల ఆడపడుచు అని ఆమెను ఆశీర్వదించి పంపాలని చీర, పసుపు, కుంకుమ, జాకెట్ లతో పాటు పండ్లు ఇచ్చి ఆశీర్వదించారు. అనంతరం కోవూరు నియోజకవర్గం అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రూపొందించిన ప్రత్యేక మేనుపేస్టో ని షర్మిల చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు దేవకుమార్ రెడ్డి, కావలి నియోజకవర్గం అభ్యర్థి పొదలకూరి. కళ్యాణ్, ఆత్మకూరు నియోజకవర్గం అభ్యర్థి చేవూరి. శ్రీధర్ రెడ్డి, ఉదయగిరి నియోజకవర్గం అభ్యర్థి సోము. అనిల్ కుమార్ రెడ్డి లతో పాటు మిగిలిన అసెంబ్లీ అభ్యర్థులు హాజరైనారు. వీరితో పాటు సీ.పీ. ఎం. పార్టీ, కాంగ్రెస్ పార్టీ ల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ప్రచారాల పేరుతో నాయకుల దోపిడీ

**-ఇచ్చిందే తీసుకోవాలని హుకుం**

**-దళారులతో కూలీలు దగా**



**అనంతసాగరం (మేజర్ న్యూస్)**ప్రతిష్టాత్మక యుద్ధభేరిని తలపిస్తున్న పార్టీల ఎన్నికల ప్రచారం పేద జనాలను, కూలీలను శ్రమ దోపిడీకి గురి చేస్తోంది. కొందరు నాయకులకు, జనాలను తరలించే దళారుల ముసుగులో ఉన్న నేతలకు మాత్రం కాసుల పంట పండిస్తున్న వైనం. అనంతసాగరం మండలంలో ఎలక్షన్ పోలింగ్ గడువు దగ్గరపడే కొద్ది ఇరు పార్టీలు ముమ్మర ఎన్నికల ప్రచారానికి పోటీ పడుతున్నాయి. వైసిపి,టిడిపి బహిరంగ సమావేశాలకు ఎమ్మెల్యే అభ్యర్థుల ప్రచారానికి జన సమీకరనే విజయానికి తొలి మెట్టు అన్న భ్రమతో ఒకరినొకరు ఆపసోపాలతో పోటీ పడుతు న్నారు.నేతలకు భారీ సందోహంతో కార్యకర్తల ముసుగులో జనాలు కనిపించేలా కొందరు గ్రామస్థాయి నాయకులు కుయుక్తులతో వ్యవహరి స్తున్నారు.వారికి తోడు ఇరు పార్టీల కార్యక్రమాలకు కార్యకర్తలను మేము పంపిస్తాం మా ప్యాకేజీ ఎంత అని దళారుల రూపంలో దగా కోరులు ఇబ్బడి ముబ్బడిగా పుట్టుకొస్తున్నారు. ఆ పార్టీకి వెళ్లిన

మిగతా 4లో

## ఉద్యోగులందరూ పోస్టల్ బ్యాలెట్ ఓటు

## వినియోగించుకోవాలి

**-ఈనెల 8వ తేదీ వరకు ఓటింగ్‌కు అవకాశం**

**-జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హరి నారాయణన్**



**నెల్లూరు/కావలి, మే 5 :** భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు పోలింగ్ విధులు కేటాయించబడిన ప్రభుత్వ ఉద్యోగులందరూ పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హరినారాయణన్ పిలుపునిచ్చారు.
ఆదివారం కావలిలోని జిల్లా పరిషత్ హైస్కూలులో ఏర్పాటుచేసిన పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్‌ను కలెక్టర్ పరిశీలించారు. ఓటింగ్ సరళిని పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని 8 అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో పోలింగ్ విధులకు హాజరయ్యే ప్రతిఒక్క ఉద్యోగి తమకు కేటాయించిన ఫెసిలిటేషన్ సెంటర్‌లో విధిగా పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటుహక్కును వినియోగించుకోవాలన్నారు. ఈనెల 8వ తేదీ వరకు పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్‌కు అవకాశం ఉందని, ఇంకా ఎవరైనా ఎలక్షన్ డ్యూటీ ఆర్డర్ కాపీ ఉండి ఫారం-12 ఇవ్వకుండా వుండి, ఇప్పుడు ఇస్తున్నారని, వారికి కూడా ఓటుహక్కు వినియోగించుకునేందుకు అవకాశం కల్పించనున్నట్లు చెప్పారు. ఉద్యోగులందరూ ఓటుహక్కును తప్పకుండా వినియోగించుకోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.

**ఇంటి వద్ద ఓటు ప్రక్రియను పరిశీలించిన కలెక్టర్**

2024 సార్వత్రిక ఎన్నికల్లో భారత ఎన్నికల సంఘం ప్రవేశపెట్టిన 'ఇంటి వద్ద ఓటు' ప్రక్రియను కలెక్టర్ పరిశీలించారు. కావలిలో ఓ వయోవృద్ధురాలు తన ఇంటిలో ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ ప్రక్రియను కలెక్టర్ పరిశీలించారు. మైక్రో అబ్జర్వర్, పోలింగ్ అధికారుల సమక్షంలో వృద్ధురాలు ఓటుహక్కును వినియోగించుకున్నారు.

## - ప్రశ్నించిన వాళ్ళ పై కేసులు పెడతారా....?అధికారంలోకొచ్చాక వివక్ష లేని పాలన అందిస్తాను. .

**కొడవలూరు మండల ఎన్నికల ప్రచారంలో వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి**



**కొడవలూరు(మేజర్ న్యూస్ )**అరాచక పాలన అంతంమై ప్రజలు సుఖ శాంతులతో వుండాలంటే తెలుగుదేశం పార్టీని గెలిపించాలని కోవూరు ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థిని శ్రీమతి వేమిరెడ్డి ప్రశాంతి

మిగతా3లో

## ఐదేళ్లలో పదింతల సంక్షేమం

## ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి



**మర్రిపాడు మేజర్ న్యూస్:**పతిపక్ష పార్టీని అప్పటి హామిలేమయ్యాయని అడగండిరాష్ట్ర విభజన అనంతరం రెండు ప్రభుత్వాలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని పాలించాయని, గత ప్రతిపక్ష టీడీపీ ప్రజలకు అందించిన సంక్షేమం కంటే

మిగతా 4లో

# నెల్లూరు నియోజకవర్గం

## వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి మరో షాక్

**- వీపీఆర్ సమక్షంలో టీడీపీ లో చేరిన కీలక నేత రాష్ట్ర అధికార ప్రతినిధి జీవి.ప్రసాద్**

**- కష్టపడి పని చేసిన పార్టీలో తగిన గుర్తింపు లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్న ప్రసాద్**

**- రూరల్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని ఖాళీ చేయించే పనిలో కోటంరెడ్డి సోదరులు**



**నెల్లూరు ( మేజర్ న్యూస్)**నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి షాక్ ల మీద షాక్ లు తగులుతున్నాయి. అత్యంత వ్యూహాత్మక ఎత్తుగడలతో కోటంరెడ్డి సోదరులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని పూర్తిగా ఖాళీ చేయించే పనిలో నిమగ్నమయ్యారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి, ఎన్ ఎస్ యూ ఐ లో సుదీర్ఘకాలం పనిచేసిన జీవి ప్రసాద్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి నెల్లూరు ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి నెల్లూరు టిడిపి రూరల్ నియోజకవర్గం అభ్యర్థి కోటంరెడ్డి, నెల్లూరు నగర డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్ సమక్షంలో ఆదివారం ఉదయం తెలుగుదేశం పార్టీలో చేరారు. వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి టీడీపీ కండువా వేసి జీవి ప్రసాద్ ను ఆహ్వానించారు. టిడిపి కోసం క్రియాశీలకంగా పని చేయాలని సూచించారు. ఈ సందర్భంగా జీవి ప్రసాద్ మాట్లాడుతూ గత 29సంవత్సరాలుగా విద్యార్థి దశ నుంచి రాజకీయాల్లో ఉన్నానని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో ఎంత కష్టపడి పనిచేసిన కనీస గుర్తింపు లేదన్నారు. ఇక కొనసాగలేక తెలుగుదేశం పార్టీలో వేమిరెడ్డి, కోటంరెడ్డి సమక్షంలో పార్టీలో చేరానన్నారు. ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, నెల్లూరు రూరల్ నుంచి కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డిని భారీ మెజార్టీ తో గెలిపించుకునేందుకు కృషి చేస్తానని తెలిపారు.

## యుసిసికి వైఎస్ఆర్సిపి వ్యతిరేకం...

**- ఏపీ అభివృద్ధి కావాలంటే మళ్లా జగనే సీఎం కావాలి..**

**- వైఎస్ఆర్సిపి మైనార్టీ నాయకుడు హయత్ బాబా...**




**నెల్లూరు (మేజర్ న్యూస్)**కేంద్రం అవలంబించబోతున్న యూ సి సి చట్టానికి వ్యతిరేకమని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నెల్లూరు సభలో ప్రకటించడం హర్షినియమనీ,రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే మళ్ళీ ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి ని చేసుకోవడం మనందరి బాధ్యత అని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ముస్లిం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ముస్లిం మైనార్టీ నాయకుడు హయత్ భాబా పేర్కొన్నారు..నెల్లూరు నగరంలోని మాగుంట లేఔట్ లో గల జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం మైనార్టీ నాయకులతో కలిసి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు...దేశంలో ఏ ప్రాంతీయ పార్టీ ఇవ్వని గౌరవం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ముస్లింలకు ఇచ్చిందన్నారు...కుల మతం రాజకీయం చూడకుండా అందరికీ సంక్షేమం అందించిన ఘనత ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డిధన్నారు...ముస్లిం మైనార్టీలపై పాపాలు చేసే బిజెపితో తెలుగుదేశం పార్టీ జతకట్టిందన్నారు...వైఎస్ఆర్సిపి స్థాపించినప్పటి నుంచి ముస్లింలకు అత్యంత రాజకీయ ప్రాధాన్యత ఇచ్చారన్నారు...జిల్లాలో ముస్లింలంతా ఒక్కతాటిపై నిలబడి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవడం అవసరమన్నారు..ఈ కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ నాయకులు కంతరలి , ఇస్మాయిల్ ఖాదిరి తదితరులు పాల్గొన్నారు

## నెల్లూరులో పోలింగ్ కేంద్రాలను ఆకస్మికంగా సందర్శించిన ఎస్పీ హాఫీజ్



**నెల్లూరు క్రైం (మేజర్ న్యూస్)**సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో నెల్లూరు నగరంలోని పోలింగ్ కేంద్రాలను జిల్లా ఎస్పీ ఆరీఫ్ హాఫీజ్ తనిఖీ చేశారు. డికెడబ్ల్యు కళాశాల , విఆర్ కళాశాల లలోని పోలింగ్ కేంద్రాలను బాలెట్ ఓటింగ్ కేంద్రాన్ని సందర్శించి, జరుగుతున్న విధానం పరిశీలించారు. ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికల నిర్వహణ కొరకు సమస్యాత్మక పోలింగు కేంద్రాలను సందర్శించి, చేపట్టాల్సిన భద్రత ఏర్పాట్లపై సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు.బారికేడ్ల ఏర్పాటు, ఓటర్ల రాకపోకలు, పార్కింగ్, ట్రాఫిక్ తదితర విధివిధానాలపై క్షుణ్ణంగా పరిశీలించి పలు సూచనలు చేసారు. పోలింగు రోజున పోలింగు కేంద్రాలకు 100 మీటర్ల పరిధిలో ఓటు హక్కు వినియోగించుకునే వారు తప్పా ఇంకెవ్వరూ ఉండకుండా చూడాలని ఆదేశాలు జారీ చేశారు. అదేవిధంగా వేసవి కాలం కనుక పోలింగ్ కేంద్రాల వద్ద తీసుకోవలసిన జాగ్రత్తలు, మౌలిక సదుపాయాల గురించి అన్ని శాఖల అధికారుల సమన్వయంతో తీసుకోవాల్సిన చర్యలపై దిశానిర్దేశం చేశారు. గత ఎన్నికల సమయంలో ఈ పోలింగ్ కేంద్రాలలో జరిగిన సంఘటనలపై ఆరా తీసి, తీసుకోవాల్సిన ముందుజాగ్రత్త చర్యలపై పలు సూచనలు ఇచ్చారు. ఎవరైనా ఎన్నికల నియమావళిని అతిక్రమించినట్లు సమాచారం తెలిస్తే సి-విజిల్ యాప్ ద్వారా, (లేదా) టోల్ ఫ్రీ నంబర్ 112 లకు, దగ్గరలోని సంబంధిత పోలీసు స్టేషన్ నందు ఫిర్యాదు చేయవచ్చునని , సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు.

## . టిడిపి యువనేత "వీరపురెడ్డి" ముమ్మర ప్రచారం



**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరు పట్టణ టిడిపి యువనేత వీరపురెడ్డి సుదర్శనరెడి ఆదివారం పట్టణంలోని ఆరవవార్డు పరిధిలోని ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా సుదర్శనరెడ్డి మాట్లాడుతూ గతంలో చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా అన్నివర్గాల ప్రజలకు ప్రయోజనం కల్గించేలా, అన్ని ప్రాంతాల అభివృద్ధిచెందేలా పాలన సాగించారని, రానున్న తెలుగుదేశం ప్రభుత్వం ప్రజలకు చేయనున్న మేలు, ప్రయోజనం గురించి వివరిస్తూ మ్యానిఫెస్టో రూపొందించి విడుదల చేశారని పేర్కొన్నారు. చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అయినవెంటనే అందరికీ ప్రయోజనం కల్గించేలా ఈ కార్యక్రమాలు అమలుచేస్తారని, ఆత్మకూరు నియోజకవర్గాన్ని గతంలో అభివృద్ధిపథంలో నిలిపిన ఆనం రామనారాయణరెడ్డికి అందరూ ఓట్లేసి విజయం చేకూరిస్తే మరోదపా అనూహ్య అభివృద్ధి చూపుతారని, సేవాప్రదాత వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డికి ఓట్లేసి ఎంపిగా గెలిపిస్తే ఆయన ఆత్మకూరుకు సేవలందిస్తారని సుదర్శన్‌రెడ్డి పేర్కొన్నారు.ఆత్మకూరు నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఆనం రామనారాయణరెడ్డిని, నెల్లూరు టిడిపి ఎంపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని గెలిపిస్తే మ్యానిఫెస్టో ప్రయోజనాలతోపాటు ఆత్మకూరు నియోజకవర్గం అన్నిరంగాల్లో సర్వతోముఖాభివృద్ధి చెందగలదని వీరపురెడ్డి పేర్కొన్నారు.

## బెదిరింపు రాజకీయాలు మారిపోయాయి : ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి

**: ప్రజలు స్వంత నిర్ణయాలు తీసుకుంటున్నారు**

**: గతంలో కంటే తక్కువ మెజారిటితో ప్రజలు సమాధానమిస్తారు**

**: నాగులవెలటూరులో ఎన్నికల ప్రచారం**



**చేజర్ల, మేజర్ న్యూస్:**ప్రతిపక్ష పార్టీ నాయకుడు విమర్శించేందుకు ఏమి లేక గ్రామానికి వెళ్లినా మా పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రచారాలు నిర్వహిస్తుంటే బెదిరింపు రాజకీయాలు చేస్తున్నారని, అయితే ప్రస్తుతం రాజకీయాలు మారిపోయాయని, ప్రజలే స్వంతంగా నిర్ణయం తీసుకుని సంక్షేమాన్ని అందించిన వారి వెంటే నడుస్తున్నారని ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి అన్నారు. ఆదివారం సాయంత్రం చేజర్ల మండలం నాగులవెలటూరు గ్రామంలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ముమ్మరంగా పర్యటించిన ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి గ్రామానికి గత ఐదు సంవత్సరాల కాలంలో చేపట్టిన అభివృద్ధిని వివరిస్తూ రానున్న రోజుల్లో అందచేయనున్న సంక్షేమాన్ని తెలియచేశారు. అనంతరం మీడియా సమావేశంలో ఎమ్మెల్యే మేకపాటి మాట్లాడుతూ నాగులవెలటూరు గ్రామానికి రూ.16కోట్లతో సంక్షేమాభివృద్దిని అందచేయడం జరిగిందని, కులమత రాజకీయాలకు అతీతంగా జగనన్న ప్రభుత్వం సంక్షేమాన్ని అందచేసిందని, ఈ గ్రామంలో ప్రజలు కోరిన విధంగా అభివృద్ధి పనులను చేసి చూపిస్తామని అన్నారు. ప్రజాసమస్యల పరిష్కారం కోసం ఎంవీఆర్ ఆమోద్ పథకాన్ని ప్రవేశపెట్టడం జరిగిందని, 90 రోజుల్లో ప్రజల సమస్యలను పరిష్కరిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు తుమ్మాటి విజయభాస్కర్ రెడ్డి, జెసిఎస్ కన్వీనర్ బాలగంగాధర్, రెడ్డి, వైస్ ఎంపీపీ వేలూరు తిరుపతి నాయుడు, జిల్లా ప్రధాన కార్యదర్శి బాలిరెడ్డి సుధాకర్ రెడ్డి, మురళీ కృష్ణ యాదవ్ మరియు మండలంలోని పలు గ్రామాల నాయకులు సర్పంచులు పాల్గొన్నారు

# నెల్లూరు రూరల్ నియోజకవర్గం

## జోరుగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారం.



**నెల్లూరు పొలిటికల్ న్యూస్:**నెల్లూరు నగరంలోని 10వ డివిజన్ ఉస్మాన్ సాహెబ్ పేట రోడ్డు పిండి మిల్లు సెంటర్, కోదండరామపురం, బాబు గిరిజన కాలనీ, అలాగే 53వ డివిజన్ గాంధీ గిరిజన కాలనీ, పందులవారి వీధి, వారధి సెంటర్, షుగర్ ఫ్యాక్టరీ రోడ్డు, తదితర ప్రాంతాలలో నగర నియోజకవర్గ అభ్యర్థి ఎండి.ఖలీల్‌అహ్మద్‌వై.ఎస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు చేసిన మేలును ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కిన్నెర ప్రేమ్ కుమార్, వై.ఎస్.ఆర్.సి.పి. నాయకులు, బాగి వెంకటరమణ, వెంగళ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## . "ఆనం" , "వేమిరెడ్డి" కివిజయం చేకూర్చాలి



**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ఆర్థికశాకామాత్యులు, ఆత్మకూరు నియోజకవర్గ తెలుగుదేశం అభ్యర్థి ఆనం రామనారాయణరెడ్డికి అందరూ ఓట్లేసి గెలిపించాలని, ఆయనకు వేసే ఓటు అభివృద్ధికి చోటు అని, ఆయన ఆత్మకూరు అభివృద్ధిప్రధాత అని, నెల్లూరు పార్లమెంట్ టిడిపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి సేవాప్రదాత అని, ఆయనకూడా ఓట్లేసి విజయం చేకూర్చాలని, ఈ ఇరువురికి విజయం చేకూరిస్తే ఆత్మకూరు నియోజకవర్గంలో మరింత అభివృద్ధికి బాటలు వేసినట్లేనని ఆత్మకూరు మున్సిపల్ కౌన్సిలర్ సూరా భాస్కరరెడ్డి, టిడిపి నాయకుడు దాసరిమధుసూధనరావులు పేర్కొన్నారు. తెలుగుదేశం బిఎల్‌ఏలు కాపా వెంకటసుబ్బయ్య, మునగల వెంకటరమణ ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో స్థానిక 4వవార్డుపరిధిలో బాబుష్యూరిటి-భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా ఆదివారం ముమ్మరంగా ఇంటింటా పర్యటించారు. తెలుగుదేశం కరపత్రాలను అందరికీ అందజేశారు. ఇళ్ళలో, దుకాణాల్లో, వాహనాలపై వెళుతున్న వారందరికి కరపత్రాలు అందజేసి టిడిపి అభ్యర్థులకు ఓట్లేసి విజయం చేకూర్చాలని కోరారు. గత 24రోజులుగా వారు వార్డుపరిధిలో ముమ్మరంగా ఇంటింటా ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ఈ ఐదేళ్ళలో అభివృద్ధి పడేకేసిందని, గతంలో ఐదేళ్ళు శాసనసభ్యులుగా ఇక్కడ ప్రాతినిధ్యం వహించిన రామనారాయణరెడ్డి ప్రగతిని పరుగులు తీయించి రికార్డు సృష్టించారని, నియోజకవర్గ చరిత్రలో ఎవరూ సాధించలేని అభివృద్ధి ఆనం సాధించారని, ఆయన ఆత్మకూరు అభివృద్ధి ప్రదాతగా నిలిచారని సూరా, దాసరిలు పేర్కొన్నారు. తెలుగుదేశం అధినేత నారా చంద్రబాబునాయుడు పాలనాదక్షుడని, అపార అనుభవశాలిఅని, అభివృద్ధి,సంక్షేమం సమాంతరంగా సాధించిన, సాధించగలిగే నేత అని వారు పేర్కొన్నారు. అందరూ ఆత్మకూరు అభివృద్ధిని ఆకాంక్షించాలని, ఆనంకు ఓట్లేసి అఖండవిజయం చేకూర్చాలని కోరారు. ఆత్మకూరు మున్సిపాలిటీ గతంలో ఆనం హయాంలో అనూహ్యంగా అభివృద్ధిచెందిందని, మళ్ళీ అలాంటి అభివృద్ధి జరగాలంటే అందరూ ఆయనను ఆశీర్వదించాలని, ఆదరించాలని, ఓట్లేయాలని కోరారు. ఈకార్యక్రమంలో తెలుగుదేశం,బిజెపి నాయకులు దాసరి బాలకృష్ణ, దేవరాయపల్లి ధనుంజయ, యర్రంరెడ్డి సురేష్‌రెడ్డి, సుసర్ల శ్రీనివాసులు, రమణయ్యనాయుడు,ట్రాక్టర్ చిన్న, మల్లిపెద్ది శ్రీనయ్య, రమణయ్య, అల్లంపాటి జయరామయ్య, పులిమి భార్గవ్‌రెడ్డి, పులిగొర్ల సుబ్బయ్య, ఖాజాబాషా, రాకేష్, సద్ధాం, పలువురు యువనాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కోవూరు నియోజకవర్గం

## జనం మెచ్చిన నాయకుడు జగనన్న



**బుచ్చిరెడ్డిపాలెం మేజర్ న్యూస్:-** జనం మెచ్చిన నేత జగనన్నను ఆశీర్వదించి మంచి మెజార్టీ స్థానాల్లో గెలిపిస్తే సంక్షేమ పథకాలు ఇంటికే వస్తాయని కోవూరు వైఎస్ఆర్సిపి అభ్యర్థి నల్లపురెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి సతీమణి గీతారెడ్డి, కోడలు పూజిత రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని రెడ్డిపాలెం గ్రామంలో సర్పంచ్ పత్తి వెంకటరమణారెడ్డి ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మే 13వ తేదీ ఎన్నికలలో ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేయాలని అభ్యర్థించారు. ప్రచార కార్యక్రమంలో కృష్ణారెడ్డి, వెంకటేశ్వర్లు రెడ్డి, వేణు గోపాల్ రెడ్డి, రాజారెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, పెంచల్ రెడ్డి, ఈశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కూటమి అభ్యర్థుల గెలుపు... రాష్ట్ర భవితకు మలుపు-



**బుచ్చిరెడ్డిపాలెం మేజర్ న్యూస్:-** కూటమి పార్టీల ఉమ్మడి అభ్యర్థుల గెలుపుతో రాష్ట్ర భవిష్యత్తుకు మంచి మలుపు అని తెలుగుదేశం పార్టీ నాయకులు దొడ్ల కోదండరామిరెడ్డి అన్నారు. ఆదివారం నగర పంచాయతీ పరిధిలోని 16 వ వార్డులో తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం ఇంటింటికి తిరిగి నిర్వహించారు. ప్రతి ఇంటికి ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరిస్తూ ప్రజలకు అభివాదం చేస్తూ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి జరగబోయే ఎన్నికలలో తెలుగుదేశం పార్టీని ఆశీర్వదించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపి అధికారంలోకి వస్తే అన్ని వర్గాల వారికి సూపర్ సిక్స్ పథకాలు అందిస్తామని వార్డు ప్రజలకు తెలిపారు. ఎన్నికలలో ఇచ్చిన ప్రతి హామీని చంద్రబాబు నాయుడు అమలు చేస్తారన్నారు. వైకాపా మేనిఫెస్టో ప్రజలకు ఏమాత్రం మేలు జరిగేలా లేదన్నారు. ఈ కార్యక్రమంలో వినోద్ కుమార్ రెడ్డి విష్ణు రెడ్డి దశరథ్ ప్రసాద్ రాంబాబు , లోకేష్ తదితరులు పాల్గొన్నారు .

## ఇంటింటి ప్రచారం చేపట్టిన టిడిపి నాయకులు



**బుచ్చిరెడ్డిపాలెం -మేజర్ న్యూస్:-** టిడిపి నాయకులు ఇంటింట ప్రచారాన్ని ముమ్మరంగా చేపట్టారు. సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం కోవూరు నియోజకవర్గంలో జనసేన, బిజెపి బలపరిచిన ఉమ్మడి తెలుగుదేశం పార్టీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి, ఎంపీ అభ్యర్థిగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గెలిపించాలని అర్థిస్తూ మండలంలోని సాల్మాన్ పురం గ్రామంలో ప్రశాంత్ రెడ్డి కుమారుడు అర్జున్ రెడ్డి కరపత్రాలు పంపిణీ చేయడం జరిగింది. గ్రామంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు ఇంటింటికి తిరిగి సూపర్ సిక్స్ పథకాల గురించి వివరిస్తూ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే తొలి సంతకం మెగా డీఎస్సీ మీద ఉంటుందని తెలిపారు.. ఈ కార్యక్రమంలో సాల్మన్ పురం యువత, నాయకులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## ప్రశాంతి రెడ్డి గెలుపు తథ్యం ...



**బుచ్చిరెడ్డిపాలెం మేజర్ న్యూస్:-** తెలుగుదేశం పార్టీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి విజయాన్ని కోరుతూ ఆదివారం తెలుగుదేశం పార్టీ నాయకులు 12వ వార్డు ఇంచార్జ్ సొల్లేటి ప్రభాకర్, నాయకులు ప్రచారం చేపట్టారు. ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ ప్రచార కార్యక్రమంలో కడివేటి హరి రెడ్డి, తిరివీధి రాధాకృష్ణయ్య, అనిల్, శేషగిరి, కే ప్రసాద్, జింకల కృష్ణారెడ్డి, కొత్తపల్లి బాలకృష్ణ, మాధవ్ తదితరులు పాల్గొన్నారు.

## - ప్రశ్నించిన వాళ్ళ పై కేసులు పెడతారా....?అధికారంలోకొచ్చాక వివక్ష లేని పాలన అందిస్తాను.

రెడ్డి పిలుపునిచ్చారు. కొడవలూరు మండలం పాతవంగల్లు, తాటాకులదిన్నె మరియు గౌతంనగర్ గ్రామాలలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న శ్రీమతి ప్రశాంతి రెడ్డి కి టిడిపి మిత్రపక్ష జనసేన, బిజెపి కార్యకర్తలు ఆత్మీయ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా శ్రీమతి ప్రశాంతి రెడ్డి ప్రజనుద్దేశించి మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులుగా ఎన్నికైన వారు ప్రజల పట్ల పార్టీల పేరుతొ వివక్షత చూపించే అనాగరిక పద్ధతులు మార్చుకోవాలని హితవు పలికారు. ప్రశ్నించిన వారిపై కేసులు పెట్టడం ప్రత్యర్థి పార్టీ నాయకులు మరియు కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టడం సంస్కారం కాదన్నారు. టిడిపి అధికారంలోకొచ్చాక కార్యకర్తల పై పెట్టిన అక్రమ ఎస్సి ఎస్టీ కేసులు ఎత్తివేస్తామన్నారు. రానున్నవి రాష్ట్ర భవిషత్తును మార్చే ఎన్నికలని ఒకసారి మోసపోయిన ఒక్క ఛాన్స్ నినాదానికి మళ్ళీ మోసపోవద్దన్నారు. అధోగతి పాలై వున్న ఆంధ్రప్రదేశ్ రాష్టం అభివృద్ధి కావాలంటే తెలుగుదేశం పార్టీని గెలిపించాల్సిన చారిత్రిక అవసరముందన్నారు. సంక్షేమంతో పటు అభివృద్ధి కూడా జరిగి ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడాలంటే చంద్రబాబు నాయుడు ని ముఖ్యమంత్రిగా చేయడమే ఏకైక పరిష్కారమన్నారు. గతంలో 200 రూపాయలున్న వృద్ధాప్య పెన్షన్ 2,000 పెంచిన ఘనత చంద్రబాబు నాయుడు దేనన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకొచ్చాక అన్ని వర్గాలను ఆదుకునే విధంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తామన్నారు. ఉచిత ఇసుక, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ప్రస్తుతం 3 వేలు వున్న వృద్ధాప్య పెన్షన్ 4 వేలకు పెంచడం, వికలాంగులకు నెల నెలా 6 వేలు పెన్షన్, తల్లికి వందనం పేరిట చదువుకునే ప్రతి విద్యార్థికి ఏడాదికి 15 వేల రూపాయలు లాంటి సమాజ స్థితిగతులను మార్చే సంక్షేమ పథకాలు అమలై పేదరికం దూరం కావాలంటే తెలుగుదేశం పార్టీని గెలిపించాలన్నారు. పేదల బతుకుల్లో వెలుగులు చూడడమే లక్ష్యంగా పాలన చేసే చంద్రబాబు నాయుడు గారిని ముఖ్యమంత్రి చేసుకునే బాధ్యత మనందరిపై ఉందన్నారు. సైకిల్ గుర్తు పై ఓట్లేసి తనను ఎమ్మెల్యేగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ని ఎంపీగా అత్యధిక మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

## గడపగడపకు సంక్షేమం అందించాం



**బుచ్చిరెడ్డిపాలెం మేజర్ న్యూస్:-** గడపగడపకు సంక్షేమ పథకాలు అందించామని మే నెల 13వ తేదీ జరగనున్న ఎన్నికల్లో ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి మరోసారి ఆశీర్వదించాలని నెల్లూరు వైఎస్ఆర్సిపి పార్లమెంట్ అభ్యర్థి వేణుంబాక విజయ్ సాయి రెడ్డి అన్నారు. మండలంలోని దామరమడుగు, రేబాల గ్రామాలలో కోవూరు నియోజకవర్గం వైఎస్ఆర్సిపి అభ్యర్థి నల్లపురెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి, ఎమ్మెల్సీ కళ్యాణ చక్రవర్తితో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా విజయసాయి రెడ్డి మాట్లాడుతూ సంక్షేమానికి వైసీపీ ప్రభుత్వం గడచిన ఐదు సంవత్సరాలలో సంక్షేమ పథకాలు కొనసాగించడానికి మరోమారు జగన్ కి అవకాశం కల్పించాలని ప్రజలను కోరారు. టిడిపి ప్రభుత్వ హయాంలో సంక్షేమాన్ని గాలికి వదిలి టిడిపి నాయకులు జేబులు నింపుకున్నారని ఆయన ఆరోపించారు. పార్టీకి వెన్నుపోటు పొడిచి తెలుగుదేశం పార్టీలో చేరు నటువంటి వాళ్లు అందరికీ బుద్ధి చెప్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ మోర్ల సుప్రజా మురళి, షకీలా బేగం, ప్రవళిక, చేర్ల ప్రసాద్ యాదవ్, శివ కుమార్ రెడ్డి, యానాదిరెడ్డి, చెర్లో సతీష్, నరసింహారెడ్డి, కడివేటి శ్రీనివాసులు రెడ్డి, నాగ సుబ్బారెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, డాక్టర్ అల్లా బక్షు, తదితరులు పాల్గొన్నారు.

## పేదల ప్రగతికి ప్రతిరూపం... జగన్



**బుచ్చిరెడ్డిపాలెం మేజర్ న్యూస్:-** గత ఐదు సంవత్సరాలలో ముఖ్యమంత్రి వై జగన్మోహన్ రెడ్డి ప్రతి పేద కుటుంబానికి సంక్షేమ పథకాలు అందించి వారి ప్రగతికి ప్రతిరూపంగా నిలిచారని కోవూరు నియోజకవర్గ వైఎస్ఆర్సిపి అభ్యర్థి నల్లపురెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని చెల్లాయి పాలెం, నాగాయగుంట గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైయస్ జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టి సంక్షేమ పథకాలకు అనేక పేర్లు పెట్టి నేరుగా విజయవాడ నుంచి అవినీతికి ఆస్కారం లేకుండా మీ అకౌంట్లో జమ చేశారని తెలిపారు. పేదరికం నిర్మూలించేందుకు పేదలందరూ ఆర్థికంగా బలపడాలని అన్ని రంగాలలో మహిళలు ముందుండాలని రాష్ట్రంలో పేదరిక ం లేకుండా చేయాలన్నదే జగన్ మోహన్ రెడ్డి ఆశయమన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో వెంకయ్య, శేష సాయి, ఎర్రటి పల్లి శివకుమార్ రెడ్డి, కడివేటి శ్రీనివాసులు రెడ్డి, వైయస్సార్ సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆక్వా రైతులకు కరెంటు యూనిట్ కి ఒకటిన్నర రూపాయలు చేస్తాం..



**(మేజర్ న్యూస్) ఇందుకూరుపేట మండలం** ఇందుకూరుపేట మండలంలోని కోరటూరు నరసాపురం గ్రామాల్లో కోవూరు నియోజకవర్గం కూటమి అభ్యర్థి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ సముద్రతీర ప్రాంతాలలో ఆక్వా రైతుల తీవ్రంగా ఇబ్బంది పడ్డారని వారినీ ఆదుకునే విధంగా కరెంటు ఒకటిన్నర రూపాయి ఇచ్చేటట్లు, అలాగే ఆక్వా పనిముట్లు పై సబ్సిడీ ఇంకా అనేక రకాలుగా ఆదుకుంటామని తెలియజేశారు. ముఖ్యంగా తెలుగుదేశం పార్టీ అధికారంలోకొస్తే జరిగే అభివృద్ధి కార్యక్రమాలపై క్షుణ్ణంగా వివరించారు. ఈ కార్యక్రమంలో జాతీయ అధికార ప్రతినిధి పొలంరెడ్డి దినేష్ రెడ్డి, యువ నాయకులకు దువ్వూరు కళ్యాణ్ రెడ్డి, బట్టేపాటి సురేష్ నాయుడు, ముంగర గోపాల యాదవ్, కంసానీ మల్లికార్జున్ రెడ్డి చేవూరు కళ్యాణ్ రెడ్డి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాత్రిఅలా.....ఉదయంఇలా-రాత్రిపసుపుకండువాలి ఉదయం నీలికండువాలి

## వింత వలసలు-అసహ్యారాజకీయాలు-జరభద్రంవేమిరెడ్డి దంపతులు





**బుచ్చిరెడ్డిపాళెం మేజర్ న్యూస్:-** రాజకీయాలంటే ఒక గుర్తుగా భావిస్తున్న నేటి రోజుల్లో రాజకీయాలు బురద గుంట కన్నా హీనంగా రోతగా మారిపోయాయి అనేందుకు నిదర్శనం ఈ సంఘటన. రాత్రి నీలి కండువాను వదలి పసుపు కండువా కప్పుకొని 12 గంటలు జరగకముందే పసుపు కండువాను వీడి తిరిగి నీలి కండువాతో దర్శనం ఇచ్చిన నేతల నీతి బాహ్య చర్య ఇది. బుచ్చిరెడ్డిపాలెం నగరపాలక చైర్మన్ మోర్ల సుప్రజ ఆమె భర్త మోర్ల మురళి, 14వ వార్డు కౌన్సిలర్ చీర్ల ప్రసాద్ లు శనివారం రాత్రి నెల్లూరు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కోవూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సభ్యులు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డిలను వారి ఇంట్లో కలుసుకున్నారు. తాము తెలుగుదేశం పార్టీలో చేరుతామని చెప్పడంతో వేమిరెడ్డి దంపతులు వారికి పసుపు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. రాత్రి గంటసేపు తాము తెలుగుదేశం పార్టీ విజయం కోసం తీవ్రంగా కృషి చేస్తామని వేమిరెడ్డి దంపతులకు భరోసా ఇచ్చారు. అర్ధరాత్రి కావడంతో ఎవరు పాటికి వారు ఇండ్లకు వెళ్లిపోయారు. రాత్రి నిద్ర పోయిన ఏమి రెడ్డి దంపతులకు ఉదయం నిద్ర లేచే సమయం కు చీర్ల ప్రసాద్ నెల్లూరులోని కోవూరు నియోజకవర్గ వైఎస్ఆర్సిపి పార్టీ అభ్యర్థి నల్లపురెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి ఇంట్లో నీలి కండువా కప్పుకొని వైయస్ఆర్సీపీలో చేరిన ఫోటోలు దర్శనమిచ్చాయి. దీంతో వేమిరెడ్డి దంపతులు ఆశ్చర్యపోయారు. వారు ఎందుకు తమ వద్దకు వచ్చి చేరారు గంట వ్యవధులు ఎందుకు తిరిగి వెళ్లారు అర్థం కాక వేమిరెడ్డి దంపతులు తలలు పట్టుకున్నారు. బుచ్చిరెడ్డిపాలెం నగరపాలక చైర్మన్ సుప్రజ, ఆమె భర్త మురళి సైతం ప్రసన్న కుమార్ రెడ్డి గూటికి చేరిపోయారు. జర భద్రం వేమిరెడ్డి దంపతులు:- ప్రత్యక్ష ఎన్నికల వేల కావడం సేవా రాజకీయాలు తప్ప నీచ రాజకీయాలు ఇంకా అలవాటు లేకపోవడం వేమిరెడ్డి దంపతులకు ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ఇప్పటికే వందల సంఖ్యలో నేతలు, కార్యకర్తలు వైఎస్ఆర్సిపి ని వదిలి తెలుగుదేశం పార్టీలో చేరారు. వీరందరికీ వేమిరెడ్డి దంపతులు పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. రాజకీయ క్రీడల్లో ప్రతిభావంతుడైన ప్రసన్న కుమార్ రెడ్డి రాజకీయాలకు వేమిరెడ్డి దంపతులు ఇబ్బందులు పడుతారని వాదన ఉంది. ఇప్పటికీ వైఎస్ఆర్సిపి నుంచి కొందరు కోవర్టులు తెలుగుదేశం పార్టీలోకి వచ్చినట్లు విశ్వసనీయ సమాచారం. ఈ కోవర్టుల విషయంలో వేమిరెడ్డి దంపతులు జరభద్రంగా లేకుంటే పోలింగ్ సమయంలో ఇక్కడి రహస్యాలు అక్కడికి చేరవేసి ఇబ్బందులు పెడతారని భావిస్తున్నారు.

## తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తేనే దళితులకు న్యాయం జరుగుతుంది.

**(మేజర్ న్యూస్) ఇందుకూరుపేట మండలం**



ఇందుకూరుపేట మండలం గంగపట్నం గ్రామంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ఇంటింటికి వెళ్లి తెలుగుదేశం పార్టీ మేనిఫెస్టోలో ఉన్నటువంటి పథకాల గురించి వివరిస్తూ ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కంసాని మల్లికార్జున్ రెడ్డి, చేవూరు కళ్యాణ్ రెడ్డి, దళిత నాయకురాలు విజయ, మాజీ ఎంపీటీసీ లక్ష్మమ్మ, స్థానికులు పాల్గొన్నారు.


**CHANGE OF NAME**

I, PETETI SUMANTH BABU S/o PETETI RAGHAVA RAO (Old Name) resident of D.No. 17-296, 1st Floor, Danduvari Street, Opp. Town Hall, Nellore, SPSR Nellore Dt.(A.P) do hereby change my name as **PETETI SUMANTH KUMAR S/o PETETI RAGHAVA RAO** (New Name).

# ఐదేళ్లలో పదింతల సంక్షేమం-ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి

పదింతల సంక్షేమాన్ని జగనన్న ప్రజలకు అందచేశారని, మళ్లీ మరింత సంక్షేమాన్ని పెంచి అందించేలా మెనిఫెస్టో రూపకల్పన చేసి మీ ముందుకు వస్తున్నారని, ప్రతి ఒక్కరూ ఆశీర్వదించి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఆత్మకూరు శాననసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి కోరారు. ఆదివారం మర్రిపాడు మండలం పొంగూరుకండ్రిక, పొంగూరు, కేతిగుంట, పల్లిపాడు గ్రామాలలో ముమ్మరంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి కుటుంబాన్ని, ప్రతి గ్రామాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సారథ్యంలో కోట్లాది రూపాయలతో అభివృద్ధి చేశామని అన్నారు. కానీ ప్రతిపక్ష పార్టీ అభ్యర్థి ఈ ప్రాంతానికి వచ్చి అసలు అభివృద్దే జరగలేదంటూ మాట్లాడడం విడ్డూరంగా ఉందని పేర్కొన్నారు. తాను వస్తేనే ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని అంటూ మాట్లాడుతున్నారని, ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి హయాంలో ప్రతి కుటుంబం అభివృద్ధి చెందిందని వివరించారు. మంచి జరిగితేనే ఓటు వెయ్యమని ముఖ్యమంత్రి కోరతున్నారని, ఒక్కొ గ్రామానికి జగనన్న అందచేసిన సంక్షేమాభివృద్ధి గత ప్రతిపక్ష ప్రభుత్వం కంటే పదింతలు ఎక్కువ అందదేయడం జరిగిందని అన్నారు. ప్రతి గ్రామంలో నాడు నేడు ద్వారా పాఠశాలల అభివృద్ధితో పాటు నచివాలయ వ్యవస్థ ఏర్పాటు చేయడం ద్వారా మండల కేంద్రాలకే పరిమితమైన ప్రభుత్వ సేవలు గ్రామస్థాయికి వచ్చాయని వివరించారు. ఐదు సంవత్సరాల పాటు ప్రతి కుటుంబానికి గడప దాటకుండానే సంక్షేమాన్ని అందించిన వాలంటీర్ వ్యవస్థను చంద్రబాబునాయుడు ఒక్క సంతకంతో వారి సేవలు నిలుపుదల చేశారని, ఆయనను నమ్మి మళ్లీ అధికారం ఇస్తే జగనన్న అందచేసిన ప్రతి సంక్షేమాన్ని రద్దు చేస్తారని వివరించారు. ఢిల్లీ బాబు చంద్రబాబునాయుడి మెనిఫెస్టోను సైతం ముట్టుకోలేదని, ఆయన ఫోటో కూడా వేయించుకోలేదని, దీనిని బట్టి చూస్తే వారికే బాబు మెనిఫెస్టో మీద నమ్మకం లేదన్నారు. మే 13న జరిగే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎంపీగా విజయసాయిరెడ్డిని, ఎమ్మెల్యేగా తనను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.

# ప్రచారాల పేరుతో నాయకుల దోపిడీ

జనాలే మరో పార్టీ ప్రచార కార్యక్రమాల్లో తారస పడుతూ ఉండటం పరిపాటిగా మారింది . పార్టీ నాయకులు మారటం లేదు కానీ కార్యకర్తలు వివిధ జెండాలతో జతకడుతూ దర్శనమిస్తున్నారు.ప్రస్తుతం ఎండ తీవ్రత ఎక్కువగా ఉంటున్న నేపథ్యంలో ఉపాధి పనులు అంతంత మాత్రంగానే ఉన్నాయి. దీనితో నిరుపేదలు, రెక్కాడితే కానీ డొక్కాడని కూలీలు దళారుల మోసానికి ఎరగా మారుతున్నారు. కొందరు నాయకులు జన సమీకరణకు అందుకున్న మొత్తాల్లో ఒక వంతును మినహాయించి మిగిలిన చిల్లర డబ్బులను వారికిస్తూ శ్రమ దోపిడికి పాల్పడుతున్నారు. సమావేశాలకు, ప్రచారానికి ఆయా గ్రామాల నుంచి కేవలం పదుల్లో జనాల తరలింపు సంఖ్య ఉండగా ఎమ్మెల్యే అభ్యర్థి నేతలకు వందల స్థాయిలో పంపామంటూ నమ్మించి వేల రూపాయలు తమ జేబుల్లో నింపుకుంటున్నారు. జన సమీకరణ కై కేటాయించిన డబ్బుల్లో క్షేత్రస్థాయిలో తీవ్రస్థాయిలో కోతకు గురి చేస్తున్నారు. ఇదేమని ప్రశ్నిస్తే ఏం మరో మారు రావాలని లేదా డబ్బులు కావాలంటే ఇచ్చిందే తీసుకోవాలని ముఖ్యంగా గిరిజనుల ఎడల కఠినంగా వ్యవహరిస్తున్నారు. తీవ్ర ఎండలు సైతం లెక్కచేయకుండా వచ్చే ఆ చిల్లర డబ్బులు కోసం నిరుపేదలు ప్రాణాలను పణంగా పెట్టి ప్రచారాల బాట పడుతున్నారు.నికాసయిన నాయకులమని ఏసీ వాహనాల్లో తిరిగే వారికి ప్రస్తుతం కాసులు పంట పండుతోంది.ఇరు పార్టీలోనూ మరో విబిన్న చేతివాటం గ్రామస్థాయి నాయకులకు తీవ్ర సరాఘాతంగా మారింది. ఎమ్మెల్యే అభ్యర్థి నేతల నుండి వివిధ రకాల ఆర్థిక లావాదేవీల అజమాయేషి, పంపిణీ, పర్యవేక్షణ విషయంలో సమీప అనుచర పెద్దల జోక్యం తీవ్రస్థాయిలో ఉంటుంది అన్న అభిప్రాయం వ్యక్తం అవుతుంది. గ్రామస్థాయిలో కార్యక్రమాలను నిర్వహించి వేల రూపాయలు మేర తమ జేబులకు చిల్లులు పడుతున్నాయని క్షేత్రస్థాయి నాయకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విషయం కాస్త అసలు నేతలకు చేరే సమయానికి కొందరు ప్రత్యక్షంగాను మరికొందరు పరోక్షంగాను పార్టీకి దూరంగా ఉండే పరిస్థితి ఏర్పడింది.ఈ తీరున ప్రస్తుత ఎన్నికల జన జాతర కొందరు నేతలకు మహదానందాన్ని ఇస్తుండగా, పార్టీని అంటిపెట్టుకొని ఉన్న నిస్వార్ధ నాయకులను అప్పుల ఊబిలో ముంచేస్తోంది అన్న అభిప్రాయం వ్యక్తం అవుతుంది. రెడ్డి పిలుపునిచ్చారు. కొడవలూరు మండలం పాతవంగల్లు, తాటాకులదిన్నె మరియు గౌతంనగర్ గ్రామాలలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న శ్రీమతి ప్రశాంతి రెడ్డి కి టిడిపి మిత్రపక్ష జనసేన, బిజెపి కార్యకర్తలు ఆత్మీయ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా శ్రీమతి ప్రశాంతి రెడ్డి ప్రజనుద్దేశించి మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులుగా ఎన్నికైన వారు ప్రజల పట్ల పార్టీల పేరుతొ వివక్షత చూపించే అనాగరిక పద్ధతులు మార్చుకోవాలని హితవు పలికారు. ప్రశ్నించిన వారిపై కేసులు పెట్టడం ప్రత్యర్థి పార్టీ నాయకులు మరియు కార్య కర్తలపై అక్రమ కేసులు పెట్టడం సంస్కారం కాదన్నారు. టిడిపి అధికారం లోకొచ్చాక కార్యకర్తల పై పెట్టిన అక్రమ ఎస్సి ఎస్టీ కేసులు ఎత్తివేస్తామన్నారు.

# . ముస్లింమైనారిటీల సంక్షేమానికి పెద్దపీటవేసిన చంద్రబాబు

**-ద్రోహం చేసిన జగన్**
**-అపోహలు నమ్మొద్దు, వాస్తవాలు గ్రహించండి**
**-అబ్దుల్ అజీజ్**

**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** తెలుగుదేశం ప్రభుత్వం రాష్ట్రంలో ముస్లింమైనారిటీలకు అధికప్రాధాన్యత ఇచ్చిందని, చంద్రబాబునాయుడు ముస్లింల సంక్షేమానికి పెద్దపీట వేసి అనేక పథకాలు, కార్యక్రమాలు అమలుచేశారని, వైసిపి పాలనలో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అనేక పథకాలు రద్దుచేసి ద్రోహం చేశారని, ముస్లింలు చైతన్యవంతులై వాస్తవాలు గ్రహించాలని, అపోహలు నమ్మరాదని నెల్లూరుజిల్లా తెలుగుదేశం అధ్యక్షుడు అబ్దుల్‌అజీజ్ పేర్కొన్నారు. ఆదివారం ఆత్మకూరులోని శ్రీధర్‌గార్డెన్స్‌కళ్యాణమండపంలో ఏర్పాటు చేసిన ముస్లింల ఆత్మీయసదస్సుకు ఆయన అతిథిగా హాజరై ప్రసంగించారు. ముస్లింల్లో చైతన్యం వచ్చిందని, అన్ని తెలుసుకుంటున్నారని, రిజర్వేషన్లరద్దు వదంతులను నమ్మరాదని, ముఖ్యమంత్రి చెప్పే అబద్దాలు నమ్మరాదని ఆయన కోరారు. ముస్లింలకు ఇచ్చిన 4శాతం రిజర్వేషన్ మతపరంగా ఇచ్చింది కాదని, పేదరికం ప్రామాణికంగా ఇచ్చారని, ఈ రిజర్వేషన్ రద్దుకు జగన్‌తోఉండే ఆర్.కృష్ణయ్య కోర్టులో వేయగా చంద్రబాబునాయుడు తనతోపాటు ముస్లింప్రముఖులను డిల్లీకి పంపి సుప్రీమ్‌కోర్టులో ప్రముఖన్యాయవాదులతో పోరాటం చేయించారని, ఇంకా కొనసాగిస్తున్నామని, రిజర్వేషన్ల రద్దు దుష్ప్రచారమేనని, జగన్ పబ్బంగడుపుకునేందుకు అబద్దాల ప్రచారం సాగిస్తున్నాడని, జగన్ అధికారంలోకి వచ్చాక దుల్హాన్‌పథకం, విదేశీవిద్య, రంజాన్‌తోఫా, సబ్సిడిరుణాలు రద్దుచేశారని, కోర్టుమెట్టికాయలు వేయగా ఆంక్షలతో దుల్హాన్‌పథకం అమలుకు పూనుకున్నారని, తెలుగుదేశం ప్రభుత్వం వచ్చాక ఆంక్షలు తొలగించి పెళ్ళిజరిగే ఆడబిడ్డకు లక్షరూపాయలు ఇస్తామని, చంద్రబాబునాయుడు ముస్లింలకు అధికప్రాధాన్యతతో మ్యానిఫెస్టోలో అంశాలు చేర్చారని, గతంలో ఇమామ్‌లు,మౌజుమ్‌లకు వేతనాలు




ప్రవేశపెట్టింది, దుల్హాన్‌పథకం, విదేశీవిద్య, దర్గాలకు నిధులు, షాదీమంజిల్స్ ఏర్పాటు తదితరాలన్నీ చంద్రబాబు ప్రవేశపెట్టినవేనని అజీజ్ పేర్కొన్నారు. . హిందూపురం శాసనమండలి సభ్యులు ఎక్బాల్ ప్రసంగిస్తూ తెలుగుదేశం అధినేత చంద్రబాబునాయుడు పాలనలో ముస్లింలకు అనేక సంక్షేమపథకాలు అమలు చేశారని, రిజర్వేషన్లరద్దు వైసిపి చేసే అబద్దపు ప్రచారాలేనని, రిజర్వేషన్లను కొనసాగించేందుకు, ముస్లింల హక్కుల పరిరక్షణకు, సంక్షేమానికి తెలుగుదేశం అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందని, జగన్మోహన్‌రెడ్డి ముస్లింలకు తీరని ద్రోహం చేస్తున్నారని, ముస్లిం రిజర్వేషన్లపట్ల అంతటి ప్రేమ ఉంటే ఆర్‌కృష్ణయ్యచేత కోర్టులో కేసు ఉపసంహరించుకోవాలని ఆయన సూచించారు. ఈసమావేశంలో మాజీ ఎమ్మెల్యే కొమ్మి లక్ష్మయ్యనాయుడు, తెలుగుదేశం నాయకులు ఆనం రంగమయూర్‌రెడ్డి, ఆనం కైవల్యారెడ్డి,తాళ్ళూరు గిరినాయుడు, కాటంరెడ్డి రవీంద్రారెడ్డి,దావా పెంచలరావు, పులిమి శైలజారెడ్డి,చల్లా రవికుమార్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ గోపారం వెంకటరమణమ్మ, వైస్‌చైర్మెన్ షేక్ సర్దార్, కౌన్సిలర్లు షేక్ గౌస్‌బాషా, మాదాల శ్రీనివాసులునాయుడు,కొప్పోలు రమాదేవి, గంధళ్ళ వేణు, తెలుగుదేశం నాయకులు పిడికిటి వెంకటేశ్వర్లునాయుడు, ఆరికట్ల జనార్ధన్‌నాయుడు, రావి లక్ష్మినరసారెడ్డి, వడ్లమూడి వజ్రమ్మ, గోరీ షబ్బీర్, హనీఫ్, సాబ్జాన్‌ఖాన్, ఖాజామియా, హయత్‌బాషా, గౌస్‌మొహిద్దీన్, ఖాసిమ్‌బాషా, ఇమామ్‌ఖాసిమ్, షబ్బీర్, నియోజకవర్గంలోని అన్నిమండలాలకు చెందిన తెలుగుదేశంనాయకులు, ముస్లింమైనారిటీ నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు.

## టిడిపిని ఆదరించండి ఆనం వేమిరెడ్లను గెలిపించండి

**సంగం మేజర్ న్యూస్** మే 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని ఆదరించి ఆత్మకూరు నియోజకవర్గ తెలుగుదేశం అభ్యర్థి ఆనం రామనారాయణ రెడ్డిని నెల్లూరు పార్లమెంటు తెలుగుదేశం అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆ పార్టీ మండల అధ్యక్షులు గుండ్లపల్లి శ్రీనివాస్ యాదవ్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు ఆదివారం సంఘంలోని సాయి నగర్ కొత్తూరులలో తెలుగుదేశం బిజెపి జనసేన కార్యకర్తలతో కలిసి ఇంటింటా ప్రచారాన్ని నిర్వహించారు చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన ఆరు సూత్ర లా పథకాల కరపత్రాలను



ఇంటింటికి పంపిణీ చేసి ఆ పథకాల ప్రయోజనాలను ప్రజలకు వివరించారు ఆత్మకూరు నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే ఆనం రామనారాయణ రెడ్డిని గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రజలను కోరారు ఆయన ఇంటింట ప్రచారంలో ప్రజలకు వివరించారు ఈ కార్యక్రమంలో పేర్ల రవీంద్ర అనిల్ వెంకటేశ్వర్లు టిడిపి జనసేన బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారుల

# ఆత్మకూరు నియోజకవర్గం

## కరటంపాడులో వల్లభనేని ఆధ్వర్యంలో ముమ్మర ప్రచారం



**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరు మండల జెసిఎస్ కన్వీనర్ వల్లభనేని రాజేంద్రనాయుడు ఆధ్వర్యంలో ఆదివారం కరటంపాడులో ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరంగా నిర్వహించారు. ఆయన తమ పార్టీ నాయకులు, కార్యకర్తలతో ఇంటింటికెళ్ళి కరపత్రాలు అందజేసి తమ పార్టీ ఎంపి అభ్యర్థి వేణుంబాక విజయసాయిరెడ్డికి, ఎమ్మెల్యే అభ్యర్థి మేకపాటి విక్రమ్‌రెడ్డికి అందరూ ఓట్లేసి విజయం చేకూర్చాలని రాజేంద్రనాయుడు కోరారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి రాష్ట్రంలో అన్ని ప్రాంతాల అభివృద్ధికి, అన్నివర్గాల సంక్షేమానికి అనేకానేక పథకాలు అమలుచేశారని, అనేక సంస్కరణలు తెచ్చారని, అనేక వ్యవస్థలను రూపొందించి అమలుచేస్తున్నారని, దాంతో అన్నివర్గాల ప్రజలు ప్రయోజనం పొంది సంతోషంగా ఉన్నారన్నారు. ఈదపా మళ్ళీ జగన్మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిని చేసుకుంటే ఇంకా బోలెడు ప్రయోజనాలుంటాయని వల్లభనేని పేర్కొన్నారు. ప్రజలు ఆలోచించి వైసిపి అభ్యర్థులను ఆదరించి, ఆశీర్వదించి ఓట్లేసి విజయం చేకూర్చాలని రాజేంద్రనాయుడు కోరారు. ఈకార్యక్రమంలో పలువురు వైసిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## నువ్వురుపాడులో హెూరెత్తిన ఆనంకైవల్యారెడ్డి ఎన్నికల ప్రచారం



**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరు మండలం నువ్వురుపాడులో ఆదివారం నియోజకవర్గ తెలుగుదేశం అభ్యర్థి, మాజీ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి కుమార్తె, తెలుగుదేశం నాయకురాలు ఆనం లీలాకైవల్యారెడ్డి ముమ్మరంగా ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈకార్యక్రమంలో అధికంగా టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు,ప్రజలు పాల్గొనడంతో ఆమె ప్రచారం హెూరెత్తింది. ఆమె ఇంటింటికెళ్ళి కలిసి కరపత్రాలు అందజేసి ఎంపి అభ్యర్థిగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డికి, ఎమ్మెల్యే అభ్యర్థిగా తన తండ్రి ఆనం రామనారాయణరెడ్డిలకు సైకిల్ గుర్తుపై ఓట్లేసి విజయం చేకూర్చాలని కోరారు. గత పదేళ్ళుగా అభివృద్ధికి నోచుకోని ఆత్మకూరు మళ్ళీ అభివృద్ధి సాధించాలంటే నాన్నను అందరూ ఆదరించి ఆశీర్వదించి ఓట్లేసి విజయం చేకూర్చాలని కైవల్యారెడ్డి కోరారు. ఈకార్యక్రమంలో తెలుగుమహిళ రాష్ట్ర కార్యదర్శి పులిమి శైలజారెడ్డి, తెలుగుదేశం నాయకులు కొండ్రెడ్డి రమణారెడ్డి, ఖాజావలి, వడ్లమూడి వజ్రమ్మ, పెళ్ళూరు సునీత, కోటేశ్వరి, పలువురు నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

## పొంగూరులో హెూరెత్తిన కూటమి ఎన్నికల ప్రచారం



**మర్రిపాడు,మేజర్‌న్యూస్:** మర్రిపాడు మండలం పొంగూరులో ఆదివారం తెలుగుదేశం, జనసేన, బిజెపిల ఉమ్మడి అభ్యర్థుల ఎన్నికల ప్రచారం హెూరెత్తింది. బిజెపి, తెలుగుదేశం, జనసేన నాయకులు ముమ్మరంగా గ్రామంలో పర్యటించి కూటమి తరపున పోటీచేస్తున్న తెలుగుదేశం ఎంపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, తెలుగుదేశం ఎమ్మెల్యే అభ్యర్థి ఆనం రామనారాయణరెడ్డిలకు ఓట్లేసి ఘన విజయం చేకూర్చాలని కోరుతూ వారు ఇంటింటికెళ్ళి కరపత్రాలు అందించి ఓటర్లను అభ్యర్థించారు. ఈకార్యక్రమంలో సీనియర్ బిజెపి నాయకులు కరటంపాటి సుధాకర్, కాలంబుజ్జిరెడ్డి, తెలుగుదేశం నాయకులు ఏలూరు రమణయ్యనాయుడు, ఊరిమిండి పెంచలరెడ్డి, బిజెపి యువనాయకుడు ఏలూరు రామ్‌ప్రసాద్‌నాయుడు, పలువురు

# ఉదయగిరి నియోజకవర్గం

## మోడల్ స్కూల్ మెరిట్ లిస్ట్ ఫలితాలు విడుదల -ప్రిన్సిపల్ ఎస్ఎం రెహమాన్





సీతారామపురం మేజర్ న్యూస్రాష్ట్ర స్థాయిలో జరిగిన ఆదర్శ పాఠశాల ఆరవ తరగతి అర్హత పోటీ పరీక్షల్లో అర్హులైన విద్యార్థిని విద్యార్థుల జాబితాను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిందని ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ ఎస్ఎం రెహమాన్ తెలిపారు. మొదటి ర్యాంక్ వెంకటపూజన్ ,రెండో ర్యాంక్ ప్రేమ్ కుమార్ ,మూడో ర్యాంక్ వెంకట తరుణ్, సానియా, సాధించారని తెలిపారు. 10లోపు ఆరు ర్యాంకులను మండల పరిధిలోని పబ్బులేటిపల్లి ఎంపీపీ స్కూల్ విద్యార్థిని విద్యార్థులు అర్హత సాధించారని తెలిపారు. అర్హత సాధించిన విద్యార్థిని విద్యార్థులు తమ టిసి స్టడీ కాండక్ట్, కుల ధ్రువీకరణ పత్రం, బ్యాంక్ అకౌంట్, రెండు పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు, తల్లితండ్రుల ఆధార్ కార్డు లు తీసుకొని ఆదర్శ పాఠశాలలో అడ్మిషన్ తీసుకోవాలని తెలిపారు. ఆరవ తరగతి లో 80 మందికి అర్హత సాధించిన వారికి సీట్లు కేటాయించడం జరుగుతుందని ప్రతి 40 మందికి ఒక సెక్షన్ గా ఉంటుందని రెండు సెక్షన్లుగా విద్యార్థులకు విలువైన బోధన అందిస్తామని తెలిపారు. ఆరో తరగతి నుంచి కంప్యూటర్ పరిజ్ఞానం, క్రీడా పరిజ్ఞానం స్పోకెన్ ఇంగ్లీష్ , సిబిఎస్ సిల్వస్త్రారా 6 నుంచి ఇంటర్మీడియట్ వరకు ఇంగ్లీష్ మీడియం విద్య నేర్పించడం జరుగుతుందని తెలిపారు.

## రాష్ట్ర అభివృద్ధి కోసం ఉమ్మడి అభ్యర్థులను గెలిపించండి



వరికుంటపాడు మేజర్ న్యూస్ రాష్ట్రంలో ప్రజా వ్యతిరేక పాలన నడుస్తుందని ఈ పాలనను అంతమొన్దించి రాజ్యాంగబద్ధమైన పాలన ప్రజలకు అందించాలంటే తెలుగుదేశం పార్టీ అభ్యర్థులను అధిక మెజారిటీతో గెలిపించాలని గ్రామ సర్పంచ్ ఏనుగు వెంకటేశ్వర్లు రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని టీ. కొండారెడ్డి పల్లి గ్రామములో సర్పంచ్ ఏనుగు వెంకటేశ్వర్ రెడ్డి, నాయకులు యర్రగూటి మాలకొండయ్య, మందిరెడ్డి వెంకటరెడ్డి ల ఆధ్వర్యంలో ఇంటింటికి తిరుగుతూ తెలుగుదేశం, జనసేన, బిజెపి ల ఉమ్మడి మేనిఫెస్టోలో ఉన్న సంక్షేమ పథకాలను వివరిస్తూ ఓట్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉదయగిరి అభివృద్ధి కోసం 13వ తారీఖున జరుగుతున్న ఎన్నికలలో నెల్లూరు పార్లమెంటు సభ్యులుగా వేమి రెడ్డి ప్రభాకర్ రెడ్డిని ,ఉదయగిరి ఎమ్మెల్యే అభ్యర్థిగా కాకర్ల సురేష్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించుకొని మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కి బహుమతి గా ఇవ్వాలని కోరారు. ఉదయగిరి అభివృద్ధి చెందాలంటే కాకర్ల సురేష్ కు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు, టి. కొండారెడ్డి పల్లి యూత్ పాల్గొన్నారు.

## మేము సైతం అంటున్న మాజీ వాలంటీర్లు



అనంతసాగరం ( మేజర్ న్యూస్) మొన్నటి వరకు ప్రభుత్వ పథకాల అమలు, పంపిణీ విషయంలో ప్రముఖ భూమిక పోషించిన వాలంటీర్లు రాజీనామాల తరువాత ప్రత్యక్ష ఎన్నికల ప్రచారానికి నడుంబికించారు. ప్రభుత్వ పథకాలు మరలా మీ ఇంటి వద్దకే మేము అందించాలన్న వైసీపీ పార్టీ అధికారంలోకి రావాలని ఓటర్లను అభ్యర్థించారు. ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డిని గెలిపించుకోవాల్సిన బాధ్యత తమ అందరి పైన ఉందని అన్నారు. కార్యక్రమంలో కేశరి. విష్ణు ప్రియ, వీరపరెడ్డి జ్యోతి, దుగ్గి రెడ్డి నవీన్, పొదిలి దామోదర్, నీరికట్టు అనూష, షేక్ ఖాజాబీ, పి. మాధవి, శ్రావణి, కళ్యాణ్, పెంచల నరసయ్య, రాకేష్, సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

# మండు టెండలో సైతం మేకపాటి ప్రచారం

### బ్రహ్మరథం పట్టిన బుక్కాపురం రావిపాడు గ్రామస్తులు

### పూలజల్లులతో ఘనస్వాగతం



వింజమూరు మేజర్ న్యూస్ మండిపోయే ఎండలను సైతం లెక్కచేయకుండా ఉదయగిరి వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మేకపాటి రాజగోపాల్ రెడ్డి తన ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు విజయ సంకల్ప యాత్రలో భాగంగా ఆదివారం ఉదయం బుక్కాపురం పంచాయతీ బుకాపురం గ్రామంలో సర్పంచి రసూల్ ఉపసర్పంచ్ రమణారెడ్డి ల ఆధ్వర్యంలో ప్రచారాన్ని కొనసాగించారు బుక్కాపురం పంచాయతీ ప్రజలు ఆయనకు అఖండ స్వాగతాన్ని పలికారు పూల వర్షంతో బాణాసంచాల పేలులతో ఆయనకు అపూర్వ స్వాగతాన్ని పలికారు అనంతరం మధ్యాహ్నం రావిపాడు పంచాయతీ పరిధిలో రావిపాడు గ్రామంలో సర్పంచ్ కొండపల్లి లక్ష్మమ్మ ఆయన తనయులు రమేష్ సురేష్ ల ఆధ్వర్యంలో తన ప్రచారాన్ని కొనసాగించారు అప్పటికే భానుడు తన ప్రతాపాన్ని తీవ్ర రూపం దాల్చాడు అయినప్పటికీ తన ప్రచారాన్ని కొనసాగిస్తూ ముందుకు సాగారు రావిపాడు గ్రామస్తులు గ్రామ సరిహద్దులోనే ఆయనకు మేళతారాలతో తప్పెట్ల మోతలతో పూల వర్షంతో ఘన స్వాగతం పలికారు తన ప్రచార రథంపై ఆయన గ్రామంలో తిరుగుతూ ప్రజలకు అభివాదములు చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రజల సంక్షేమం కోసం నిరంతరం తపన పడే వ్యక్తిగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పనిచేస్తున్నారని అలాంటి వ్యక్తి రెండవసారి ముఖ్యమంత్రి కావాలని అందుకోసం మనందరం కష్టపడి పని చేయాలని ఆయన తెలిపారు ఉదయగిరి నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడే వ్యక్తిగా మేకపాటి రాజగోపాల్ రెడ్డి నీ ఎమ్మెల్యేగా నెల్లూరు జిల్లా అభివృద్ధి కారకునిగా వేణుంభాకా విజయసాయిరెడ్డిని ఎంపీ అభ్యర్థిగా అఖండ మెజారిటీతో గెలిపించాల్సిన అవసరం ఉందని ఓటర్లను అభ్యర్థిస్తున్నారు బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పేద ప్రజల సంక్షేమం కోసం తపన పడే వ్యక్తి మన ముఖ్యమంత్రి అని ఆయన తెలిపారు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నూరు శాతం అమలు చేసే వ్యక్తిగా అదేవిధంగా ఇవ్వని హామీలను కూడా నెరవేర్చిన ముఖ్యమంత్రిగా మన ముందుకు వస్తున్నారని అలాంటి స్వచ్ఛమైన మనసు కలిగిన వైయస్ జగన్మోహన్ రెడ్డిని రెండవసారి తిరిగి ముఖ్యమంత్రిగా చేసుకోవాలంటే ఎమ్మెల్యేగా నన్ను ఎంపీగా విజయ సాయి రెడ్డిని గెలిపించాలని ఆయన కోరారు మీ గ్రామ సమస్యలను పరిష్కరిస్తూ మీ గ్రామాభివృద్ధికి నిరంతరం పాటు పడతానని గ్రామస్తులకు తెలిపారు ఈ ప్రాంత వాసులకు అవసరమైన అనేక సమస్యల పరిష్కారం కోసం పాటుపడతానని తెలిపారు అదేవిధంగా వైసీపీ కార్యకర్తలను తెలుగుదేశం కు ఓటు వేయకపోతే స్తంభానికి కట్టివేస్తానని ఒక నాయకుడు అన్నారని ఆ విధంగా జరిగినట్లయితే అతను స్తంభానికే కట్టివేయగలడు కానీ నేను స్తంభానికి కట్టివేసి వాతలు వేయించ గలనన్నాడు వైసిపి కార్యకర్త ల జోలికి వస్తే మేకపాటి వారంటే ఏమిటో చూపిస్తామన్నారు కావున గ్రామస్తులు ఎలాంటి బెదిరింపులకు భయానికి పాల్పడవద్దని నిర్భయంగా ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి వైసిపిని అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో బుక్కాపురం సర్పంచ్ సిహెచ్ రసూల్ ఉప సర్పంచ్ కాటం రమణారెడ్డి గ్రామస్తులు జడ్పిటిసి సభ్యులు గణపం బాలకృష్ణారెడ్డి సొసైటీ చైర్మన్ మలిరెడ్డి విజయ్ కుమార్ రెడ్డి మండల కన్వీనర్ రేవునూరి శ్రీనివాసులు రెడ్డి భయపరెడ్డి విజయ కృష్ణారెడ్డి గుమ్మ రమేష్ గంగపట్ల మురళి మండాది గోవింద్ రెడ్డి కొండపల్లి సుజాత మద్దూరు చిన్నికృష్ణారెడ్డి కొంకల వెంకటేశ్వర్ రెడ్డి మోత్కూరి ఆంజనేయులు అన్నపురెడ్డి రంగారెడ్డి మండాది బ్రహ్మారెడ్డి భోగి రెడ్డి చంద్రారెడ్డి స్థానిక వైసీపీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో మహిళలు హాజరయ్యారు

# హెూరెత్తిస్తున్న కాకర్ల సురేష్ ప్రచారం

### కాకర్ల ప్రవీణ కాకర్ల సురేఖ జోరు ప్రచారం

### అంతా పసుపు మయం





వింజమూరు మేజర్ న్యూస్ ఉదయగిరి నియోజకవర్గ తెలుగుదేశం జనసేన బిజెపి ఉమ్మడి అభ్యర్థి కాకర్ల సురేష్ ప్రచారం హెూరెత్తిస్తుంది మండల తెలుగుదేశం కన్వీనర్ గొంగటి రఘునాథరెడ్డి ఆధ్వర్యంలో కాకర్ల సురేష్ సతీమణి కాకర్ల ప్రవీణ సునీల్ సతీమణి సురేఖ వారి కుమారుడు కుమార్తెలు ఈ ప్రచారంలో పాల్గొని ఇంటింటికి తిరిగి సూపర్ 6 పథకాల కరపత్రాలను పంపిణీ చేస్తున్నారు ఉదయగిరి నియోజకవర్గం ఎమ్మెల్యేగా కాకర్ల సురేష్ ను సైకిల్ గుర్తుపై ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించవలసిందిగా ఓటర్లను అభ్యర్థిస్తున్నారు ముందుగా తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పార్టీ జెండాలను పచ్చదనం నిండే విధంగా చేస్తూ ముందుకు కదులుతున్నారు పచ్చదనపు ర్యాలీ అన్నట్లుగా కార్యకర్తలు ప్రచారంలో ముందుకు సాగుతున్నారు కాకర్ల సురేష్ గత రెండు సంవత్సరాలుగా నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి అనేక విధాలుగా సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నారని ప్రస్తుత తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా పోటీలో ఉన్నారని అధికారంలోకి వచ్చినట్లయితే ఎన్నో అభివృద్ధి పరమైన సంక్షేమ కార్యక్రమాలను అభివృద్ధి పనులను చేపట్టి నియోజకవర్గాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దే అవకాశం ఉంటుందన్నారు నియోజకవర్గ ప్రజలు అనేక విధాలుగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వాటన్నింటిని తొలగించేందుకు ఎమ్మెల్యేగా గెలుపొందాల్సిన అవసరం ఉందన్నారు నియోజకవర్గానికి అవసరమైన తాగునీరు సాగునీరు సాధించేందుకు తప్పనిసరిగా కృషి చేస్తారన్నారు ఈ కార్యక్రమంలో చల్లా వెంకటేశ్వర్లు యాదవ్ చల్లా శ్రీనివాసులు యాదవ్ వనిపెంట వెంకటసుబ్బారెడ్డి జూపల్లి రాజారావు గూడా నర్సారెడ్డి బి సుమలత గురజాల వెంకటరమణయ్య యన్నం రామచంద్రారెడ్డి దాట్ల కృష్ణారెడ్డి పపోలు వెంకటరత్నం భోజనపు ఆనంద్ గాలి శేషయ్య కోడూరు నాగిరెడ్డి కేఎస్ నాయుడు ఎమ్మెస్ నాయుడు గణపం సుదర్శన్ రెడ్డి బిజెపి నాయకులు డేగ మధు యాదవ్ బయ్యప రెడ్డి కేశవుల రెడ్డి కదిరి వెంకట రంగారావు మెంట రమేష్ జనసేన నాయకులు బండారు సత్యనారాయణ బండా సత్యనారాయణ సురేష్ ఇమ్రాన్ సుభాని ఇతర తెలుగుదేశం బిజెపి జనసేన నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో మహిళలు హాజరయ్యారు

# సంక్షేమ రథసారధిని జగనన్నని ఆశీర్వదించండి



వరికుంటపాడు మేజర్ న్యూస్. సంక్షేమ పథకాల ప్రజలకు అండగా నిలిచినా సంక్షేమ రథసారథి వైయస్ జగన్మోహన్ రెడ్డిని మరోసారి ఆశీర్వదించాలని ఉదయగిరి వైసీపీ అభ్యర్థి మేకపాటి రాజగోపాల్ రెడ్డిఅన్నారు. ఆదివారం వరికుంటపాడు మండలం లోని పెద్దిరెడ్డిపల్లి గ్రామపంచాయతీ పరిధిలో ఎంపీటీసీ బొల్లా ఆది లక్ష్మమ్మ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు ముందుగా నల్లబోతుల వారి పల్లి, ఇసుకపల్లి, పెద్దిరెడ్డిపల్లి గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు ఈ ప్రచారానికి ముఖ్యఅతిథిగా ఉదయగిరి వైసీపీ అభ్యర్థి మేకపాటి రాజగోపాల్ రెడ్డి పాల్గొన్నారు ముందుగా పూలమాలతో ఘన స్వాగతం పలుకుతూ హారతులు ఇచ్చారు. ఈ సందర్భంగా మేకపాటి మాట్లాడుతూ నాకు ఒక్క అవకాశం కల్పిస్తే ఉదయగిరిని మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దామని అన్నారు ప్రపంచంలోనే ఎక్కడలేని విధంగా సంక్షేమ పథకాలు అందించిన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అని కొనియాడారు మరల పేద ప్రజలందరికీ సంక్షేమ పథకాలు అందాలంటే రేపు జరగబోయే ఎన్నికలలో నెల్లూరు పార్లమెంటు సభ్యులుగా విజయ సాయి రెడ్డిని, ఉదయగిరి ఎమ్మెల్యే అభ్యర్థిగా తనను తమ ఓటును ఫ్యాను గుర్తుపై వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో ఉదయగిరి మాజీ మార్కెట్ చైర్మన్ షేక్ అలీ అహ్మద్, సొసైటీ అధ్యక్షులు గుంటుపల్లి రామాంజనేయులు, కో ఆప్షన్ సభ్యులు షేక్ జిలాని భాష,జిల్లా ఎగ్జిక్యూటివ్ నెంబర్ మాగంటి శ్రీనివాసులు వైసీపీ నాయకులు బొల్లా మురళి, గుర్రం వెంకటేశ్వర్లు, రావెళ్ల శీను, సిసింద్రీ, చెంచు రెడ్డి, భాస్కర్, ముల్లంగి శ్రీను,ముడియాల మురళీకృష్ణారెడ్డి,గోను శ్రీకాంత్ రెడ్డి,పాలకొల్లు తిరుపతిరెడ్డి, మానం మస్తానయ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# కావలి నియోజకవర్గం

## జిల్లాలో ప్రారంభమైన పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్

## పరిశీలించిన జిల్లా కలెక్టర్ హరి నారాయణన్.



**కావలి మేజర్ న్యూస్:** రాష్ట్రంలో 2024 సార్వత్రిక ఎన్నికల ప్రారంభ సందర్భంగా ఈనెల 13 తేదీన పోలింగ్ రాష్ట్రం మొత్తం నిర్వహించబడుతుంది. అలాగే ఎన్నికలకు వెళ్ళు ఉద్యోగస్తులు, సిబ్బందికి రాష్ట్ర ఎలక్షన్ కమిషన్ పోస్టల్ బ్యాలెట్ ఓటును ఏర్పాటు జరిగింది. ఆరు, ఏడు, ఎనిమిది తేదీల్లో సిబ్బంది ఈ పోస్టల్ బ్యాలెట్ ను కావలి తుమ్మలపెంటర్ రోడ్ లో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోఏర్పాటు చేశారు. పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియ ఆదివారం ప్రారంభించడం జరిగింది. ఈ ప్రక్రియ పర్యవేక్షించుకు నెల్లూరు జిల్లా కలెక్టర్ హరి నారాయణ జడ్పీ స్కూల్ ఏర్పాటుచేసిన ఫెసిలిటేషన్ సెంటర్లో జరుగుతున్న పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ వినియోగించుకుంటున్న ఉద్యోగులను, పోలింగ్ జరుగుతున్న సరళిని పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో పోస్టల్ బ్యాలెట్ ఓటు వినియోగించుకునే ఉద్యోగులు సిబ్బంది పాల్గొన్నారు.

## జగన్ పథకాలు కాదు మోసాలు.

## జగన్ పాలనలో అన్ని అక్రమాలు దోపిడీలు మాత్రమే.

## వైసిపి ప్రభుత్వం పై ధ్వజమెత్తిన వంటేరు.



**కావలి మేజర్ న్యూస్:** కావలి పట్టణంలో ఆదివారం స్థానిక వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి పార్టీ కార్యాలయంలో మాజీ శాసనసభ్యులు వంటేరు వేణుగోపాల్ రెడ్డి పాత్రికేయుల సమావేశం నిర్వహించి జగన్ ప్రభుత్వం పై నిప్పులు చేరిగారు జగన్మోహన్ రెడ్డి ఐదు సంవత్సరాల్లో ప్రజలకు చేసింది ఏమీ లేదని నవరత్నాలతో ప్రజలను మభ్యపెట్టి ఎన్నికల్లో మోసపూరితమైన మాటలు 99% ఇచ్చిన హామీలను ప్రజలకు నెరవేర్చానని ఇక ఒక్క శాతం మాత్రమే చేయాలని ప్రచారం చేసుకోవడం మోసపూరితమైన కుట్ర దీనిలో దాగి ఉందని మాజీ శాసనసభ్యులు వంటేరు వేణుగోపాల్ రెడ్డి తెలిపారు. జనసేన, బిజెపి నాయకులతో కలిసి ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలో జరుగుతున్న ఇసుక దోపిడీ మరియు రాష్ట్ర ప్రజలను అనేక రకాలుగా ఇబ్బందులకు గురి చేస్తూ , చెత్త పై పన్ను వేయడం ఇంత చెత్త ప్రభుత్వాన్ని నా 25 సంవత్సరాల రాజకీయ చరిత్రలో చూడలేదని ప్రజలను ఏదో ఒక రకంగా మభ్యపెడుతూ వారిని మోసం చేస్తున్నారని తెలిపారు. అంతేకాకుండా రాష్ట్రంలో రాబోయేది తెలుగుదేశం పార్టీ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావడం తధ్యమని, సూపర్ సిక్స్ పథకాలు తప్పకుండా అమలు చేస్తారని, సూపర్ సిక్స్ పథకాల గురించి ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పసుపులేటి సుధాకర్ కు తమ మద్దతు అంటూ పార్టీలో చేరిన యువత.



**బోగోలు మేజర్ న్యూస్:** –కావలి రూరల్ మండలం చెన్నాయిపాలెం పంచాయతీ లోని అరుంధతి వాడ యువత పసుపులేటి సుధాకర్ సేవకు ఆకర్షితులై బోగోలు మండలంలోని పసుపులేటి సుధాకర్ గృహమునందు వారి సోదరుడు పసుపులేటి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. పసుపులేటి సుధాకర్ గారు కరోనా సమయములో చేసిన సేవలను పేద బడుగు బలహీన వర్గాలకు అందించిన సేవలకు ఆకర్షితులై నేడు వారి గృహం నందు స్వతహాగా పార్టీలో చేరిన వారు తెలిపారు.

# పల్లె ప్రాంతాలను ప్రగతి వైపు నడిపిస్తా - పొదలకూరి కళ్యాణ్






**కావలి (మేజర్ న్యూస్ )** పట్టుకొమ్మల లాంటి పల్లె ప్రాంతాలను అభివృద్ధి రూపంలో ప్రగతి వైపు నడిపిస్తానని కావలి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పొదలకూరి కళ్యాణ్ పేర్కొన్నారు. ఆదివారం ఆయన కావలి పట్టణం లోని వెంగళరావు నగర్, ఇందిరా నగర్ లలో ప్రచారం ప్రారంభించారు. ఈ రెండు ప్రాంతాలలోని ప్రజలు కళ్యాణ్ కి ఘన స్వాగతం పలికారు. కళ్యాణ్ కే మన ఓటు వేయాలి, కాంగ్రెస్ జిందాబాద్ అంటూ కేరింతలు వేస్తూ ఉత్సహం గా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పొదలకూరి కళ్యాణ్ మాట్లాడుతూ తనను నియోజకవర్గం లో గెలిపిస్తే పేద కుటుంబాలకు చెందిన వారు ఎవ్వరైనా వివాహం చేసుకొంటుంటే వారికి ఒక లక్ష రూపాయలు నగదు తో పాటు తాళిబొట్టు కూడా అందచేస్తానని హామీ ఇచ్చారు. పేద కుటుంబాలు బాగుపడాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి రావాలన్నారు. దివంగత నేత వై. ఎస్. రాజశేఖరరెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం లో ముఖ్యమంత్రి గా ఉన్న సమయం లో ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు ప్రజలకు ఎంతగానో ఉపయోగ పడ్డాయన్నారు. ఆ సమయంలో దళిత వాడలు ఎంతగానో అభివృద్ధి చెందాయన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వస్తే రాష్ట్రానికి ప్రత్యేక హెూదా వస్తుందన్నారు. నిరుద్యోగ సమస్య పోవాలంటే కచ్చితంగా కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి రావాలన్నారు. బడుగు, బలహీన వర్గాలు వారికి కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ అండగానే ఉంటుందన్నారు. అసెంబ్లీ అభ్యర్థి గా తనకు ఒక ఓటు, పార్లమెంట్ అభ్యర్థి గా పోటీలో ఉన్న కె. రాజు లకు హస్తం గుర్తు పై మీ రెండు ఓట్లు వేసి గెలిపించాలను కోరారు.గ్రామాలలో ప్రచారం చేస్తుంటే ఇందిరమ్మ, రాజశేఖరరెడ్డి లు చేసిన మంచి పనులను గుర్తు చేస్తూ తనకు మద్దతు పలుకుతుండడం చాలా సంతోషం గా ఉందన్నారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ మరియు సి. పి. ఐ, సి. పి. ఎం పార్టీ ల నాయకులు,కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అంతర్జాతీయ ప్రమాణాలతో దగదర్తి ఎయిర్ పోర్టు నిర్మిస్తాం.

**కావలిలో పారిశ్రామిక ఇక్ హబ్ ఏర్పాటు**
**దగదర్తి మండలంలోని గ్రామాలకు తాగునీటి సౌకర్యం**
**పేద, బడుగు, బలహీన వర్గాలకు అండగా వైఎస్సార్సీపీ**
**చంద్రబాబువి అబద్ధపు హామీలు**
**నెల్లూరు వైఎస్సార్సీపీ ఎంపీ అభ్యర్థి విజయసాయి రెడ్డి**



**దగదర్తి మేజర్ న్యూస్:–** కావలి నియోజకవర్గం లో అంతర్జాతీయ ప్రమాణాలతో విమానాశ్రయం నిర్మించాలన్నది తన సంకల్పం, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదేశం అని దాన్ని నిజం చేసి ఇచ్చిన మాట నిలబెట్టుకుంటానని వైఎస్సార్సీపీ నెల్లూరు ఎంపీ అభ్యర్థి విజయసాయి రెడ్డి అన్నారు. కావలి నియోజకవర్గం దగదర్తి మండలం శ్రీరాంపురం చుట్టుపక్కల గ్రామాలలో ఆదివారం స్థానిక ఎమ్మెల్యే అభ్యర్ధ రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి, సహచర రాజ్యసభ సభ్యుడు బీదా మస్తాన్ రావు, మాజీ ఎమ్మెల్యే విష్ణువర్ధన్ రెడ్డి ఇతర నేతలతో కలిసి రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ చైర్మన్ గా ఈ ప్రాంతంలో విమానాశ్రయం ఏర్పాటు చేయడానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని అన్నారు. అలాగే ఇక్కడ ఇండస్ట్రియల్ హబ్ ఏర్పాటు చేసి యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా చర్యలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజి ఎమ్మెల్యే పఠాటంరెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి,శ్రీరాంపురం సర్పంచ్ నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# బిట్రగుంట వాకర్స్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు.



**బోగోలు మేజర్ న్యూస్:–** బోగోలు మేజర్ పంచాయతీ అంబేద్కర్ విగ్రహం వద్ద బిట్రగుంట వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎం స్వర్జన్ రాజు , గౌరవ అధ్యక్షులు ఎన్.శ్రీనివాసులు యాదవ్ ఆధ్వర్యంలో చలివేద్ర ప్రారంభోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ వైద్యులు కే.చంద్రశేఖర్, ఆర్ ఎం పీలు ఆనందసాగర్ , చలపతి రావు ముఖ్య అతిథిగా హాజరైన తొలి వారం రోజులు మజ్జిగ, తాగునీటి చలివేంద్రాని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతన కమిటీ ఏర్పడి మొదటి వారంలోనే ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమం చేపట్టడం అభినందనియ్యమని అన్నారు. వాకర్స్ అసోసియేషన్ కు దాతలు సహకరిస్తే వేసవి కాలంలో మజ్జిగ అందచేస్తామని ఎన్ ఎస్ యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ ఎఫ్ ఏ రాజు, సెక్రటరీ జిలానీ భాషా, కోశాధికారి పీ.జీవన్ కుమార్, సీనియర్ వాకర్ స్ పుల్లయ్య, సీహెచ్ గోపికృష్ణ, సత్యనారాయణ, ఎం శ్రీనివాసులు, ఆర్ శ్యామ్ సుధాకర్, వైవీపీ రెడ్డి ,బీ.రవిచంద్ర , మస్తాన్ నాయుడు తదితరులు ఉన్నారు.

## కావ్య కు మద్దతు పలికిన గొట్టిపాటి కుటుంబ సభ్యులు.



**కావలి మేజర్ న్యూస్:** కావలి పట్టణంలో ముసునూరుతెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆదివారం మాజీ శాసనసభ్యులు గొట్టిపాటి కొండప్ప నాయుడు కుటుంబ సభ్యులు కావలి ఎన్డీఏ ఉమ్మడి అసెంబ్లీ అభ్యర్థి కావ్య కృష్ణారెడ్డి రెడ్డికి మద్దతు పలికారు. రోజు రోజుకి కావలి నియోజకవర్గం లో తెలుగుదేశం పార్టీపై పెరుగుతున్న అదర, అభిమానాలు చూస్తుంటే తెలుగుదేశం పార్టీ కావ్య కృష్ణారెడ్డి 30 వేల ఓట్ల మెజార్టీతో గెలుపు ఉంటుందని విశ్లేషకులు కూడా అంచన వేస్తున్నారు.

## స్వతంత్ర అభ్యర్థి పసుపులేటి సుధాకరని గెలిపించండి.



**కావలి మేజర్ న్యూస్:** కావలి పట్టణంలో మున్సిపల్ 27వ వార్డు స్వతంత్ర అభ్యర్థి పీఎస్ఆర్ ట్రస్ట్ అధినేత పసుపులేటి సుధాకర్ నిఅత్యధిక ఓట్లు మెజార్టీతో గెలిపించాలని ఆదివారం స్వతంత్ర పార్టీ 27వ వార్డు ఇంచార్జ ప్రళయ కావేరి వేణుగోపాల్ ఆధ్వర్యంలో విస్తృతంగా ప్రచారాన్ని నిర్వహించారు.వారు ప్రతి గృహానికి వెళ్లి కరపత్రాలను పంపిణీ చేశారు అనంతరం వేణుగోపాల్ మాట్లాడుతూ పసుపులేటి సుధాకర్ గొప్ప నాయకుడని సమాజ సేవే ధ్యేయంగా, అభివృద్ధి తన లక్ష్యంగా కావలి నియోజకవర్గంలో ఎన్నో సేవా కార్యక్రమాలు మరియు విద్య, వైద్యరంగంలో ఎందరికో సహాయంగా, అండగా నిలిచిన వ్యక్తి మరియు కావలి గ్రామీణ ప్రాంతాల్లో మంచి నీటిని అందించి, ఎంతోమంది మన్ననలు పొందిన వ్యక్తిని అలాంటి వ్యక్తిని మనము ఈ సార్వత్రిక ఎన్నికల్లో గెలిపించుకుంటే కావలిని ఇంకా ఎంతో అభివృద్ధి పదంలోకి తీసుకొస్తారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఎస్సార్ ట్రస్ట్ టీం సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## టీం సేవియర్స్ ఆధ్వర్యంలో 100 మంది రక్తదానం

**యువతలో సామాజిక**
**బాధ్యత పెంపోందిస్తున్న టీం సేవియర్స్**
**అభినందించిన డాక్టర్ బెజవాడ రవికుమార్**




**కావలి మేజర్ న్యూస్:** కావలి పట్టణంలోసేవియర్స్ వాలంటరీ ఆర్గనైజషన్ ( టీం సేవియర్స్ ) సభ్యులు, యువతలో సామజిక బాధ్యతను ప్రోత్సహిస్తూ, రాష్ట్రస్థాయిలో స్ఫూర్తిని నింపుతున్నారని ప్రముఖ వైద్యులు, రెడ్ క్రాస్ రక్తకేంద్రం కన్వీనర్ డాక్టర్ బెజవాడ రవికుమార్ పేర్కొన్నారు. ఆదివారం టీం సేవియర్స్ రెడ్ క్రాస్ రక్తకేంద్రంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈరోజు సందర్భంగా డాక్టర్ రవికుమార్ మాట్లాడుతూ, వేసవి కారణంగా రక్తకేంద్రాలలో రక్త నిల్వలు అడగంటాయని, సకాలంలో రక్తం లభించక ప్రసవించే తల్లులు, తలస్సిమియా వ్యాధిగ్రస్తులైన బాలలు ఇబ్బంది పడుతున్నారని అన్నారు. ఈరోజు కార్యక్రమంలో కావలి రెడ్ క్రాస్ చైర్మన్ డి రవిప్రకాష్, టీం సేవియర్స్ అధ్యక్షులు నల్లిపోగు ప్రణీత్, రెడ్ క్రాస్ యోగ కేంద్రం కన్వీనర్ కె హరినారపరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సర్వేపల్లి నియోజకవర్గం

## కాకాణికి ఓటెయ్యండి...... ఫ్యాన్ పరిపాలన సురక్షితం- సర్పంచ్ దువ్వూరుహరికారెడ్డి.



**ముత్తుకూరు మే 5 (మేజర్ న్యూస్)** సర్వేపల్లి నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న డాక్టర్ కాకాణి గోవర్ధన్ రెడ్డికి ఓట్లు వేస్తే ఫ్యాన్ కింద సుపరిపాలన వస్తుందని పోలంరాజుగుంట గ్రామపంచాయతీ దువ్వూరు హరికారెడ్డి గ్రామస్తులను కోరారు. గ్రామంలో జోరుగా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నట్లు సర్పంచ్ ఆదివారం తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక వైసీపీ నాయకులుదువ్వూరు కోదండరామిరెడ్డి , పార్టీ కార్యకర్తలు హాజరయ్యారు. ఈ నేపద్యంలో గ్రామస్తులు స్పందించినట్లు సర్పంచ్ పేర్కొన్నారు. ఐదు సంవత్సరాల పరిపాలనలో వైసీపీ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమం , అభివృద్ధి కార్యక్రమాలను సర్పంచి దువ్వూరు ప్రతి ఇంటికి తెలియజేశారు. ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ కావలి ఆధ్వర్యంలో ఆత్మీయ సన్మానం.



**ముత్తుకూరు ,మే 5 (మేజర్ న్యూస్)** పైనం పురం గ్రామపంచాయతీ సర్పంచ్ కావలి విజయ్ కుమార్ ఆధ్వర్యంలో మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి కోడలు సోమిరెడ్డి శృతి రెడ్డికి స్థానికంగా ఆత్మీయ సన్మానం జరిగింది. ఎన్నికల ప్రచారం నిమిత్తం గ్రామానికి విచ్చేసిన ఆమెకు సర్పంచ్ కుటుంబ సభ్యులు ఘన స్వాగతం పలికి సాలువాలు కప్పి పూలమాలవేసి ఘనంగా సన్మానించారు. సర్వేపల్లి నియోజకవర్గం టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న సోమిరెడ్డి కచ్చితంగా విజయం సాధిస్తారని సర్పంచ్ కుటుంబ సభ్యులు భరోసా కల్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కుటుంబ సభ్యులకు శృతి రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

## అదానికృష్ణపట్నం పోర్ట్ కు పర్యావరణ ఎక్సలెన్స్అవార్డు.




**ముత్తుకూరు, మే 5 (మేజర్ న్యూస్)** అదానీ కృష్ణపట్నం పోర్ట్ లిమిటెడ్ పోర్టు , హార్బర్స్ సెక్టార్‌నందు ఎన్విరాన్‌మెంట్ ఎక్సలెన్స్ కేటగిరీకి సంబంధించి అపెక్స్ ఇండియా గ్రీన్ లీఫ్ అవార్డు 2023 కింద "ప్లాటినం అవార్డు రావడం జరిగింది. ఈ మేరకు ఈ అవార్డును ఆదివారం న్యూఢిల్లీ లో డాక్టర్ జ్యోతి గణపతి అందుకున్నట్లు యాజమాన్యం తెలిపింది. గెలుపొందిన పరిశ్రమలకు అవార్డులను అందించడానికి న్యూఢిల్లీలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆదాని కృష్ణపట్నం పోర్ట్ వైస్ ప్రెసిడెంట్ (ఎన్విరాన్మెంట్) డాక్టర్ జ్యోతి గజపతి ఈ అవార్డును స్వీకరించారు. ఈ సందర్భంగా డాక్టర్ జ్యోతి మాట్లాడారు. కృష్ణపట్నం పోర్టు తన కార్యకలాపాలలో సుస్థిరతకు ప్రాధాన్యతనిస్తూ పర్యావరణ అనుకూల పద్ధతులను అమలు చేయడంలో అంకితభావంతో పనిచేయడం వలన ఈ అవార్డును పొందడం జరిగిందన్నారు.ఈ అవార్డు రావడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు.

# పైనంపురంలో..... శృతి రెడ్డిప్రచారం.

## ఎన్నికల ప్రచారంలో గ్రామస్తులు ఆత్మీయత.

**ముత్తుకూరు మే 5 (మేజర్ న్యూస్)** తెలుగుదేశం పార్టీ జాతీయ పొలిట్ బ్యూరో సభ్యులు, మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సర్వేపల్లి నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న సందర్భంగా ఆయన కోడలు సోమిరెడ్డి శృతి రెడ్డి ఆదివారం తీర ప్రాంత గ్రామమైన పైనంపురంలో ఎన్నికల ప్రచారం చేశారు. స్థానిక గ్రామ కమిటీ ఆమెకు ఘన స్వాగతం పలికింది. కర్పూర హారతులు, పూల వర్షం మధ్య శృతి రెడ్డి ప్రచారం సాగింది. పార్టీ సీనియర్ నాయకులు మునుకూరు రవికుమార్ రెడ్డి, సర్పంచ్ కావలి విజయ్ కుమార్, మండల పార్టీ అధ్యక్షులు రామ్మోహన్ రెడ్డి, తిరుపతి పార్లమెంటు ఎస్సీ సెల్ఉపాధ్యక్షుడు ,దళిత సీనియర్ నాయకులు పెడకాలకాంతారావు , తెలుగు యువత అధ్యక్షుడు ముని రెడ్డి, మాజీ సర్పంచ్ రమేష్, గ్రామ కమిటీ అధ్యక్షుడు పట్టపు శోభన్ బాబు, పార్టీ కార్యకర్తలు పట్టపు వెంకటేశ్వర్లు, పట్టపు నరసింహం , దాసరి రమేష్, పట్టపు భాస్కర్, దాసరి రామచంద్రయ్య,బీసీ నాయకులు వాంకిల శీనయ్య , మాజీ ఉపసర్పంచ్ కావలి విజయ్ కుమార్, నేలటూరు గ్రామ నాయకులు యానాటి శశిధర్ రెడ్డి ,పెడకాల సుబ్బయ్య ,పార్టీ కార్యకర్తలు



హాజరయ్యారు. ఈ సందర్భంగా దేవర దిబ్బ ,వాగర్తి దళితవాడ ,పైనంపురం గ్రామంలో ఆమె ప్రచారం చేశారు. సైకిల్ గుర్తుకు ఓట్లు వేసి సైకిల్ పెంచాలని ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మావయ్య సోమిరెడ్డిని గెలిపించి అసెంబ్లీకి పంపాలని శృతి రెడ్డి మహిళలను కోరారు. ఈ నేపథ్యంలో ఈ ప్రచారానికి విశేషంగా స్పందన చేకూరింది. అనంతరం మాట్లాడారు. గ్రామంలోని సమస్యలను పరిష్కరించే విధంగా చూస్తామన్నారు. టిడిపి ప్రభుత్వం రాగానే గిరిజన కుటుంబాలకు ప్యాకేజీ ఇస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సాధికారత వైకాపాతో సాధ్యం. వైసిపి మహిళా నాయకురాలు లతారెడ్డి.



**ముత్తుకూరు ,మే 5 ( మేజర్ న్యూస్)** మహిళా సాధికారత వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందని ఆ పార్టీ మహిళా నాయకురాలు లతా రెడ్డి అన్నారు. నారికేల్లపల్లి గ్రామపంచాయతీ సుబ్బారెడ్డి పాలెం గ్రామంలో రెండో రోజైన ఆదివారం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారాన్ని కొనసాగించింది. పెద్ద ఎత్తున మహిళలు, పార్టీ కార్యకర్తలు హాజరయ్యారు. వైసిపి సీనియర్ నాయకులు కాటంరెడ్డి వసంత కుమార్ రెడ్డి, సర్పంచ్ అత్తిపాటి కృష్ణవేణి ,పార్టీ నాయకులు అత్తిపాటి భాస్కర్ ,ఆలపాక వెంకట రమణయ్య, హరిబాబు, సీతారామయ్య, మురళీ , వార్డు సభ్యులు పోలిశెట్టి మధు, అంకయ్య, మాజీ సర్పంచ్ బల్లెం వెంకటరమణయ్య , ఉప సర్పంచ్ కరుణాకర్, , శివయ్య హాజరు కావడం జరిగింది. ఈ సందర్భంగా ఇంటింటి ప్రచారంలో వైసిపి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమం గురించి ప్రతి ఒక్కరికి తెలియజేస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేసి ఎమ్మెల్యే అభ్యర్థి కాకాణి గోవర్ధన్ రెడ్డి , ఎంపీ అభ్యర్థి గురుమూర్తి గెలిపించాలని వైసీపీ నాయకులు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## మల్లికార్జున పురం లో ఎన్నికల ప్రచారం నిర్వహించిన ఉప్పల శంకరయ్య గౌడ్



**తోటపల్లి గూడూరు మేజర్ న్యూస్:** తోటపల్లి గూడూరు మండలం మల్లికార్జున పురం గ్రామంలో మండల వైసీపీ అధ్యక్షులు ఉప్పల శంకరయ్య గౌడ్ ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి గడపకు వెళ్లి పార్టీ కరపత్రాలను చేసి వారితో మమేకమయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సర్వేపల్లి నియోజకవర్గ వైసీపీ అభ్యర్థి కాకాని గోవర్ధన్ రెడ్డిని అత్యధిక భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు. నియోజకవర్గంలో అభివృద్ధిని చూసి ప్రతి ఒక్కరూ మరొకసారి ఎమ్మెల్యేగా కాకాని గోవర్ధన్ రెడ్డిని కోరుకుంటున్నారని ఆశాభావం వ్యక్తం చేశారు. గ్రామంలో ఎక్కడా కూడా గుంతలు లేకుండా సిమెంట్ రోడ్లు, డ్రైనేజీ కాలువలు, రైతులకు సాగునీరు ఇలా అన్ని రకాలుగా సర్వేపల్లి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసిన ఘనత కాకానికే దక్కుతుందన్నారు. ప్రజలందరూ కాకాని గోవర్ధన్ రెడ్డికి హ్యాట్రిక్ విజయం అందించేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఉప్పల స్వర్ణలత, ఎంపీటీసీ శేఖర్, వైసిపి నాయకులు సుబ్బరాగవయ్య, ఇతర వైసీపీ నాయకులు పాల్గొన్నారు

## తోటపల్లి గూడూరులో మట్టి అక్రమ రవాణా



**తోటపల్లి గూడూరు మేజర్ న్యూస్:** తోటపల్లి గూడూరు మండల పరిధిలోని నక్కావారిపాలెం నుంచి సాలిపేటకు అక్రమంగా మట్టి తరలిస్తున్నారు. ఎటువంటి పర్మిషన్లు గానీ లేకుండా రాత్రి సమయాల్లో సుమారు రాత్రి 8 గంటల నుండి తెల్లవారుజామున 6 గంటల వరకు అక్రమ మట్టి రవాణా చేస్తున్నారు. దీనికి సంబంధించి తాసిల్దార్ అనుమతి లేనట్టు వినికిడి. పోలీసు సిబ్బంది గానీ సంబంధిత అధికారులు గానీ వీరిపై ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం గమనార్హం.గ్రామానికి చెందిన సంబంధిత విఆర్ఓ ని వివరణ కొరకు ఫోన్ చేస్తే స్విచ్ ఆఫ్ లో ఉంది. దీనిపై ఎవరిని వివరణ అడగాలో ఎవరు సమాధానం చెబుతారో అర్థం కాని పరిస్థితి. వెంటనే అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## పసుపురంగు పులుముకుంటున్న మర్రిపాడు ముమ్మర ప్రచారంలో టిడిపి శ్రేణులు



**మర్రిపాడు మేజర్ న్యూస్:** ఆత్మకూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి,మాజీ ఆర్థికశాఖామాత్యులు, ఆనం రామనారాయణ రెడ్డి ఆదేశాలమేర మర్రిపాడు మండల టీడీపీ అధ్యక్షులు ఆరికట్ల.జనార్ధన్ నాయుడు ఆధ్వర్యంలో శనివారం రాత్రి ఏపీలగుంట గ్రామ పంచాయితీలో బాబుష్యూరిటీ–భవిష్యత్తుగ్యారంటీ,సూపర్ సిక్స్ పథకాలను ఓటర్లకు వివరిస్తూ 18వ బూత్ లో ఇంటింటి ప్రచారం నిర్వహించి సైకిల్ గుర్తుకు ఓటు వేసి ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి.ప్రభాకర్ రెడ్డి గారిని, ఎమ్మెల్యే అభ్యర్థి ఆనం రామనారాయణరెడ్డి గారిని గెలిపించాలని కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో మర్రిపాడు మండల మాజీ తెలుగుదేశం అధ్యక్షులు శాఖమూరి.నారాయణ గాలిబోయిన.లక్ష్మీనరసయ్య క్రిష్టపాటి.మధుసూదన్ రెడ్డి,గుర్రం. నాగేశ్వర్ రావు, శాఖాపురం.సురేష్, ఎపిలగుంట గ్రామ టీడీపీ నాయకులు చింతగుంట.అశోక్ రాఘవేంద్ర,వేణు,శ్రీనివాసులు రెడ్డి, రాజశేఖర్, వసంతకుమార్, బాలకృష్ణ,రాజశేఖర్ రెడ్డి,శ్రీనివాసులు రెడ్డి,శివకుమార్,శరత్,వేమారెడ్డి, ఓబులరెడ్డినరసింహరెడ్డి, హరి,సాయికృష్ణ, నరేష్, ప్రసాద్,బ్రహ్మనాయుడు, పెంచలనరసింహులు మరియు తెలుగుదేశం కార్యకర్తలు పాల్గొన్నారు.

## దివంగత నేత మేకపాటి గౌతమ్ రెడ్డి సతీమణి మేకపాటి కీర్తి రెడ్డి మూడో రోజు ఎన్నికల ప్రచారం



**సంగం(మేజర్ న్యూస్):** సంగం లో దివంగత నేత మేకపాటి గౌతమ్ రెడ్డి సతీమణి మేకపాటి కీర్తి రెడ్డి మూడో రోజు ఎన్నికల ప్రచారం జోరుగా సాగింది.ఈ సందర్భంగా ఆమెకు వైసీపీ నాయకులు, కార్యకర్తలు,మహిళలు హారతులు పట్టి ఘన స్వాగతం పలికారు.స్థానిక చెక్పోస్ట్ ఎస్సీ కాలనీ, బీసీ కాలనీ, ఎస్టీ కాలనీలో ఇంటింటికీ తిరిగి కరపత్రాలను పంపిణీ చేస్తూ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మేకపాటి విక్రమ్ రెడ్డి, ఎంపీ అభ్యర్థి విజయసాయి రెడ్డి లను గెలిపించాలని కోరారు.మేకపాటి కీర్తి రెడ్డినీ ప్రజలు నవ్వుతూ ఆప్యాయంగా పలకరించారు..ఈ కార్యక్రమం లో జెడ్పీటీసీ రావుల లక్ష్మి,వైసీపీ నాయకులు రఘునాథ్ రెడ్డి ,రావుల ప్రసాద్ గౌడ్,శివాలయం చైర్మన్ రవీంద్ర బాబు, వైసీపీ యువజన విభాగం అధ్యక్షులు జనార్దన్ రెడ్డి ,పోలిశెట్టి ఆంజనేయులు,రామారావు తదితరులు పాల్గొన్నారు.

## వేట సాగిస్తూ మత్స్యకారుడు మృతి

**అనంతసాగరం (మేజర్ న్యూస్)** సోమశిల జలాశయం లోతట్టున మత్స్య వేట సాగిస్తూ జాలరి నీటిలో పడి మృతి చెందిన సంఘటన ఆదివారం సాయంత్రం చోటు చేసుకుంది.. వివరాల్లోకెళితే ఎప్పటిలాగే సాయంత్రం ప్రాజెక్ట్ 12వ గేటు సమీపాన విసురు వల వేసి రాజు ( 32) చేపల వేట సాగిస్తున్నాడు. అయితే వేసిన వల నీటిలో చిక్కుకుపోవడం జరిగింది. దానిని బయటకు లాగేందుకు ప్రయత్నిస్తున్న క్రమంలో అదుపుతప్పి నీటిలో పడ్డాడు. విషయం తెలుసుకున్న సోమశిల ఎస్సై వి సుబ్బారావు గజ ఈతగాళ్ల సహాయంతో మృతదేహాన్ని వెలికి తీశారు. గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి.

## చంద్రబాబుకు అవ్వా తాతల ఉసురు తగలక మానదు.మేయర్ - స్రవంతిజయవర్ధన్



నెల్లూరు కార్పొరేషన్( మేజర్ న్యూస్)నెల్లూరు రూరల్ నియోజకవర్గ కాకుపల్లి గ్రామం లోని నందమూరి నగర్ గిరిజన కాలనీ లో స్థానిక వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించిన నెల్లూరు నగర మేయర్ శ్రీమతి స్రవంతిజయవర్ధన్ గారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ప్రతి గడపలో ప్రచారానికి వెల్తుంటే మాకంటే ముందు ప్రజలు మా ఓటు ఫ్యాన్ గుర్తుకే అంటుంటే చాలా సంతోషంగా ఉంది అన్నారు.ప్రతి గడపలో సంక్షేమ పథకాలు పొందిన వారు ఉన్నారు అని తెలియచేశారు.ఈ కార్యక్రమంలో కాకుపల్లి గ్రామ నాయకులు రామనయ్య, శేషు,మధు, నరేష్, వంశీ,పరిమిలా, తదితరులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఓటింగ్ శాతం పెంచడమే లక్ష్యం

**- మే 13న ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకోండి**

**- ప్రచారరథాలు ప్రారంభించిన కలెక్టర్ హరి నారాయణన్**



నెల్లూరు, కలెక్టరేట్ (మేజర్ న్యూస్)జిల్లాలో ఓటర్లలో చైతన్యం తీసుకొచ్చి ఓటింగ్ శాతం పెంచడమే ప్రధాన లక్ష్యంగా అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హరి నారాయణన్ పేర్కొన్నారు. ఆదివారం సాయంత్రం కమాండ్ కంట్రోల్ సెంటర్లో స్వీప్ కార్యక్రమాల్లో భాగంగా ఓటుహక్కు వినియోగంపై అవగాహన కల్పించేలా ప్రచార రథాలను కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ జిల్లాలోని 8 నియోజకవర్గాల్లో గతంలో తక్కువ ఓటింగ్ శాతం నమోద్కెన ప్రాంతాల్లో ఈ ప్రచార రథాల ద్వారా ఓటుహక్కు ఆవశ్యకత, వినియోగంపై అవగాహన కల్పించనున్నట్లు చెప్పారు. ఈనెల 12వ తేదీ వరకు అన్ని నియోజకవర్గాల్లో ఈ ప్రచారరథాలు ముమ్మర ప్రచారం చేస్తాయన్నారు.ఈనెల 13న జరిగే పోలింగ్ లో ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ప్రతి వాహనంలో ఒక ఎల్ఈడి స్క్రీను ద్వారా ఓటింగ్ తేదీ మే 13, దివ్యాంగులకు రవాణా, వీల్చెర్ సంకేత భాష మొదల్కెన సౌకర్యాల కల్పన, ఓటు వినియోగం ప్రాధాన్యతపై అవగాహన కల్పించనున్నట్లు చెప్పారు.అనంతరం ఆర్టీసీ బస్టాండు ఆవరణలో ఓటరును చ్కెతన్యపరిచేలా మస్కట్, బెలూన్ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నోడల్ అధికారులు బాపిరెడ్డి, పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ ప్రభుత్వాన్ని దించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారు - బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కర్నాటి



అనుమసముద్రంపేట మేజర్ న్యూస్ వైసీపీ ప్రభుత్వంలో ప్రజలు పడిన కష్టాలు అన్నీఇన్నీ కావని దుర్మార్గాలు అరాచకాలు అవినీతి ఎక్కువైనాయని వైసీపీ ప్రభుత్వాన్ని దించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యులు కర్నాటి ఆంజనేయ రెడ్డి పేర్కొన్నారు ఆదివారం మండల కేంద్రమైన ఏఎస్ పేటలో కూటమి అభ్యర్థుల గెలుపు కోసం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు ఆత్మకూరు టిడిపి అభ్యర్థి ఆనం రామనారాయణ రెడ్డిని నెల్లూరు పార్లమెంటు అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి లను గెలిపించాలని ఇంటింటా ప్రచారాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు కల్లూరు చెంచులు రెడ్డి జిల్లా కిసాన్ మోర్చా కార్యదర్శి కప్పవరపు వెంకటేశ్వర్లు రెడ్డి బిజెపి నాయకులు వెంకటేశ్వర్లు నాయుడువీరబ్రహ్మం మస్తాన్ వలీ తదితరులు పాల్గొన్నారు

# భవన నిర్మాణ కార్మికులకి అండగా ఉంటా...

**- మీ సమస్యల్ని కాబోయే సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తా**
**- కమ్యూనిటీ హాల్ ఏర్పాటు చేస్తా**
**- ఇల్లు లేని ప్రతీ ఒక్కరికి పిలిచి మరీ ఇల్లు ఇస్తా**
**- కార్మికులందరికి ప్రమాద భీమా అందుబాటులోకి తీసుకువస్తా**
**- మాజీ మంత్రి, నెల్లూరుసిటీ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పొంగూరు నారాయణ**



నెల్లూరు సిటీ( మేజర్ న్యూస్ )భవన నిర్మాణ కార్మికులందరికి అండగా ఉంటానని,మీ సమస్యలన్నింటిని కాబోయే ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని మాజీ మంత్రి, నెల్లూరు సిటీ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పొంగూరు నారాయణ హామీ ఇచ్చారు. నెల్లూరు నగరం గోమతి నగర్లోని నారాయణ క్యాంప్ కార్యాలయంలో ప్లంబర్ అండ్ ఎలక్ట్రానిక్ అండ్ భవన నిర్మాణ కార్మికుల అసోసియేషన్ ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ ఆత్మీయ సమావేశంలో టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డితో కలిసి మాజీ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ పాల్గొన్నారు. ముందుగా అసోసియేషన్ నాయకులు, కార్మికులు నారాయణను శాలువాలుబొకేలతో సత్కరించి సన్మానించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ నాయకులు పలు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని నారాయణకి అందచేశారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన నారాయణ మీ సమస్యలన్నింటిని కాబోయే సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళుతానని,వాటన్నింటిని పరిష్కరించేందుకు ఖచ్చితంగా కృషి చేస్తానని వారికి ఆయన హామీ ఇచ్చారు.

అనంతరం డాక్టర్ పొంగూరు నారాయణ మాట్లాడుతూ... తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రాగానే... ఫస్ట్...ఇల్లు లేని ప్రతీ కార్మికుడుకి పిలిచి మరీ ఇల్లు ఇస్తానని హామీ ఇచ్చారు. .ఒక్క అవకాశం చూపిస్తా అని చెప్పి ఐదేళ్లలో మొత్తం చూపించేశాడని...వైసీపీ నాయకులపై తనదైన శైలిలో సెటైర్లు వేశారు. మొన్న జరిగిన చంద్రబాబు, పవన్ కళ్యాణ్ భారీ బహిరంగ సభకు వచ్చిన జనంలో... జగన్ మీటింగ్కి దాంట్లో కనీసం వందో వంతు కూడా రాలేదని ఎద్దేవా చేశారు. ఓటమి ఖాయమని...వైసీపీ నాయకులకి తెలిసి పోయిందన్నారు. కేవలం ఎన్నికలకు వారం రోజులు మాత్రమే సమయం ఉందని... ప్రజలందరూ ఆలోచించి...సైకిల్ గుర్తుపై ఓటేసి... ప్రజా సేవకులు నారాయణ, వేమిరెడ్డిలను భారీ మెజారిటీతో గెలిపించుకోవాల్సిన అవసరం మన అందరిపై ఉందన్నారు.

# చేసిన సహాయాన్ని చెప్పుకునే అలవాటు లేదు



**- 25 సంవత్సరాల రాజకీయ జీవితంలో ఎటువంటి అవినీతి మచ్చ లేదు**
**- వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల**

నెల్లూరు (మేజర్ న్యూస్) తన 25 సంవత్సరాల రాజకీయ జీవితంలో ఏనాడు ఇచ్చిన మాట తప్పలేదని, తన పైన ఇప్పటివరకు ఎటువంటి అవినీతి ఆరోపణలు లేవని, తాను ఇతరులను ఏఇబ్బందులకు గురి చేయలేదని, ఎవరిని కూడా కేసులు పెట్టి ఇబ్బంది పెట్టలేదని, వ్యక్తులు, ప్రాంతాల మధ్య వివాదాలు, గొడవలు పెట్టే అలవాటు తనకు లేదని, తాను ఎప్పుడు కూడా తాను ప్రాతినిధ్యం వహించిన ఆయా ప్రాంతాల అభివృద్ధిని మాత్రమే ఆకాంక్షించానని వైఎస్ఆర్సిపి రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి చెప్పారు. ఈ మేరకు ఆయన ఆదివారం నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని 27వ మున్సిపల్ కార్పొరేషన్ డివిజన్ పరిధిలోని విక్రమ నగర్ లో నెల్లూరు నగర పార్టీ అధ్యక్షులు సన్నపురెడ్డి పెంచలరెడ్డి, 27వ డివిజన్ ఇన్చార్జ్ సన్నపరెడ్డి వెంకట సుబ్బారెడ్డి తదితరుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్థానికుల ఆత్మీయ సమావేశంలో నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి ఆత్మీయ సమావేశానికి హాజరైన స్థానికులను ఉద్దేశించి మాట్లాడుతూ కరోనా సమయంలో ప్రజల అవసరాల నిమిత్తం జిల్లా కలెక్టర్ కు 25 లక్షల రూపాయలను విరాళంగా ఇవ్వడం జరిగిందని, అదేవిధంగా మరో 25 లక్షల రూపాయలను భారత దేశంలోని వివిధ ప్రాంతాల్లో ఉన్న సురక్షితంగా మన ప్రాంతానికి తీసుకొచ్చేందుకు, ఇక్కడ ఉన్న ఇతర ప్రాంతాల ప్రజలను సురక్షితంగా వారి వారి గమ్యాలకు చచ్చేందుకు స్వచ్ఛందంగా ఇవ్వడం జరిగిందని ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి తెలిపారు. దౌర్జన్యాలు, అక్రమాలు, గుండాగిరి, రౌడీయిజం చలాయించేవారు తన పైన చేస్తున్నావ్ విమర్శలను బట్టి చేసిన సహాయాన్ని చెప్పుకోక తప్పదని ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైసీపీ సంయుక్త కార్యదర్శి వై వి రామిరెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి లంక రామ శివారెడ్డి, 26వ ఇంచార్జ్ షేక్ బాబు, సుధాకర్ రెడ్డి, వైఎస్ఆర్సిపి నాయకులు రొంపిచర్ల సుబ్బారెడ్డి, పుల్లూరు చంద్రమౌళి, ఇక్బాల్, రమణరాజు స్థానిక విక్రం నగర్ ప్రజలు పాల్గొన్నారు.

## బ్రాహ్మణులకు అన్నీ విధాలా అండగా ఉంటాం

**- నెల్లూరు బాలాజీనగర్లో అట్టహాసంగా బ్రాహ్మణసంఘాల ఐక్యవేదిక ఆత్మీయ సదస్సు**
**- ఆత్మీయ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన డాక్టర్ పొంగూరు నారాయణ**
**- నారాయణకు ఘనస్వాగతం పలికి... సత్కరించిన బ్రాహ్మణసంఘాల ఐక్యవేదిక నాయకులు**
**- నెల్లూరు అభివృద్ధితో పాటు బ్రాహ్మణుల సంక్షేమానికి కృషిచేస్తామన్న డాక్టర్ నారాయణ**



నెల్లూరు సిటీ (మేజర్ న్యూస్)బ్రాహ్మణులకు అన్నీ విధాలా అండగా ఉంటామని మాజీ మంత్రివర్యులు, నెల్లూరు సిటీ నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పొంగూరు నారాయణ హామీ ఇచ్చారు. నెల్లూరు బాలాజీనగర్లో మాజీ కార్పొరేటర్, టీడీపీ నేత ఉచ్చి భువనేశ్వరప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన నెల్లూరు నగర బ్రాహ్మణసంఘాల ఐక్యవేదిక ఆత్మీయ సదస్సుకు టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డితో కలిసి పొంగూరు నారాయణ ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. కార్యక్రమానికి విచ్చేసిన అతిథులకు బ్రాహ్మణ సంఘాల ఐక్యవేదిక నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. పూలమాలలు, శాలువాలతో సత్కరించారు. అనంతరం జరిగిన ఆత్మీయ సదస్సులో పలువురు బ్రాహ్మణులు తమ సమస్యలను నారాయణ దృష్టికి తీసుకొచ్చారు. తమ న్యాయమైన కోర్కెలను పరిష్కరించాలని విన్నవించారు.

ఈ సందర్భంగా డాక్టర్ పొంగూరు నారాయణ మాట్లాడుతూ బ్రాహ్మణులను అన్నీ విధాలా ఆదుకుంది తెలుగుదేశంప్రభుత్వంలోనేనని చెప్పారు. . రానున్న ఎన్నికల్లో ఈ సారి తనను ఆశీర్వదిస్తే మరింత అభివృద్ధి చేస్తామన్నారు. నెల్లూరు సర్వతోముఖ అభివృద్ధితో పాటు బ్రాహ్మణుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తామని భరోసా ఇచ్చారు.

# పార్టీలు మారే వారి బెదిరింపులకు అదరకండి

**- నాటకాల రాయుళ్లకు బుద్ధి చెప్పండి**
**- కోడూరుపాడు లో ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి ఎన్నికల ప్రచారం**



నెల్లూరు (మేజర్ న్యూస్) నమ్మిన వ్యక్తులను నమ్మకంగా వెన్నుపోటు పొడిచి అటు ఇటు పార్టీలో మారే నాటకాల రాయుళ్ల అదిరింపులు బెదిరింపులకు భయపడ వద్దని నెల్లూరు రూరల్ వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి గమళ్ళపాలెం, కల్తీకాలనీ, కోడూరుపాడు ప్రాంతాల ప్రజలకు భరోసా ఇచ్చారు. నెల్లూరు రూరల్ లోని కోడూరుపాడు లో స్థానిక కార్పొరేటర్ జానా నాగరాజ్ గౌడ్, మాజీ కార్పొరేటర్ లేబురు పరమేశ్వర్ రెడ్డి, వాల్మెటి లక్ష్మీనారాయణ రెడ్డి, తదితరుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్నికల రోడ్ షో కార్యక్రమంలో వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో ప్రజలందరు రూరల్ నియోజకవర్గం నుండి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనకు, నెల్లూరు పార్లమెంట్ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న విజయసాయిరెడ్డికి ఫ్యాన్ గుర్తుపై రెండు ఓట్లు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. పేద ప్రజలకు అన్నివిధాల ఆదుకున్న ప్రభుత్వం, అండగా నిలిచిన ప్రభుత్వం వైయస్ జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలోని వైస్సార్సీపీ ప్రభుత్వం అని ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ డీసీసీబీ అధ్యక్షులు ఆనం విజయకుమార్ రెడ్డి, ఎంపీపీ బూడిద విజయ కుమార్ యాదవ్, జిల్లా అధికార ప్రతినిధి లంక రామ శివారెడ్డి, రూరల్ పరిశీలకులు మల్లు సుధాకర్ రెడ్డి, 2వ డివిజన్ కార్పొరేటర్ పడిగినటి రామ్మోహన్ యాదవ్, ఏఎంసి వైస్ చైర్మన్ ఒట్టూరు సుధాకర్ యాదవ్, వాల్మెటి సుధాకర్ రెడ్డి, నాగ శ్రీనివాస్ రెడ్డి, లేబురు అమర్నాథరెడ్డి, బొమ్మి శ్రీనివాసులు రెడ్డి, బొమ్మి వెంకటరెడ్డి, షేక్ మౌలా, సొసైటీ అధ్యక్షులు నడవటి వెంకటేశ్వర్లు, పల్లం శివయ్య, పామూరు రాఘవరెడ్డి, నవీన్ చౌదరి, పార్టీ సీనియర్ నాయకులు సిహెచ్ హరిబాబు యాదవ్, ఏసు నాయుడు, షేక్ ఖాజావలి, మైపాడు అలాబక్షు, మూరం ప్రతాపరెడ్డి, గమళ్ళపాలెం, కోడూరుపాడు ప్రాంతాల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.